


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 22, పేజీలు - 08

గురువారం, జూన్ 26, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# నాకే టికెట్ ఇవ్వండి

## - జూబ్లీహిల్స్ లో భారీ పోటీ




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో త్వరలో మరో ఉప ఎన్నిక రాబోతోంది. తెలంగాణ ఉద్యమ సమయంలో తరచూ ఉప ఎన్నికలు వచ్చేవి. బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉద్యమ సమయంలో రాజీనామా చేసేవారు. అయితే ప్రస్తుతం ఉప ఎన్నికలు సిట్టింగ్ ప్రతినిధులు మరణించడంతో వస్తున్నాయి. గతేడాది కంటోన్మెంట్ స్థానానికి ఉపఎన్నికలు జరిగాయి. ఇది బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం. కానీ కాంగ్రెస్ గెలిచింది. ఇక త్వరలో జూబ్లీహిల్స్ స్థానానికి ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ఇది కూడా బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానమే. ఈ స్థానంలో ఎవరు గెలుస్తారనేది ఉత్కంఠగా మారింది.తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్రవ్యాప్త దృష్టిని ఆకర్షిస్తోంది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన ఈ ఉప ఎన్నిక, ప్రధాన పార్టీల మధ్య ప్రతిష్టాత్మక పోరుగా మారింది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు తమ వ్యూహాలను సిద్ధం చేస్తుండగా, తాజా సర్వే ఫలితాలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. ఎంఐఎం పాత్ర, అభ్యర్థుల ఎంపిక, సామాజిక సమీకరణాలు ఈ ఎన్నిక ఫలితాన్ని నిర్ణయించే కీలక అంశాలుగా మారాయి.

### పార్టీలకు పరీక్ష..

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రధాన పార్టీలకు కీలక పరీక్షగా మారింది. కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ సీటును గెలుచుకోవాలని గట్టి పట్టుదలతో ఉంది. 2023 ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఒక్క సీటు కూడా గెలవలేని కాంగ్రెస్, కంటోన్మెంట్ ఉప ఎన్నికలో విజయం సాధించి ఊపు మీద ఉంది. ఈ ఊపును జూబ్లీహిల్స్ లో కొనసాగించాలని భావిస్తోంది. రేవంత్ రెడ్డి, అభ్యర్థి ఎంపికను హైకమాండ్ కు వదిలేస్తూ, నాయకులు స్వయంగా ప్రకటనలు చేయవద్దని స్పష్టం చేశారు. అయితే, కాంగ్రెస్ నుంచి మాజీ క్రికెటర్ మహ్మద్ అజహరుద్దీన్ తానే పోటీ చేస్తానని ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, బీఆర్ఎస్‌కు ఈ సీటు సిట్టింగ్ స్థానం కావడంతో దాన్ని నిలబెట్టుకోవడం ప్రతిష్ఠాత్మకంగా మారింది. పార్టీ నుంచి రెండుసార్లు విజయం సాధించిన మాగంటి గోపీనాథ్ కుటుంబానికి టికెట్ ఇవ్వాలని భావిస్తోంది.

3లో..

# ప్రధాని మోదీ 'ది ఎమర్జెన్సీ డైరీస్'

- జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించిన ఇందిర
- దేశంలో 21 నెలల పాటు కొనసాగిన చీకటి రోజులు
- ఎమర్జెన్సీ డైరీస్ పేరుతో మోదీ అనుభవాలు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశంలో 1975 నాటి జాతీయ అత్యవసర పరిస్థితి సమయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన వ్యక్తిగత అనుభవాలు, సమకాలీన సంఘటనలపై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఎమర్జెన్సీ అమల్లోకి వచ్చి నేటితో (జూన్ 25) 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రధాని 'ది ఎమర్జెన్సీ డైరీస్' పుస్తకాన్ని విడుదల చేశారు. బ్లూక్రాఫ్ట్ డిజిటల్ ఫౌండేషన్ ప్రచురించిన ఈ పుస్తకం 1975–77 కాలంలో ఆయన జీవితాన్ని ఎలా మార్చిందన్న దానిపై వ్యక్తిగత అనుభవాలు, అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా రూపుదిద్దుకుంది. 'ది ఎమర్జెన్సీ డైరీస్' నా జీవితాన్ని మలిచిన సమయంలోని అనుభవాలను వివరిస్తుంది. ఆ గడ్డుకాలంలో నా వ్యక్తిగత అనుభవాలను

2లో..

## బంగారు కుటుంబాల'కు

# అండగా మార్గదర్శ్యులు

### - పీ4పై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి

- పేదరిక నిర్మూలన లక్ష్యంగా పీ4 విధానం అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- 'మార్గదర్శుల' ద్వారా 'బంగారు కుటుంబాలకు' చేయూత అందించే ప్రణాళిక
- రాష్ట్రవ్యాప్తంగా 19 లక్షలకు పైగా 'బంగారు కుటుంబాల' గుర్తింపు, 87 వేలకు పైగా దత్తత
- పారిశ్రామికవేత్తలు, ఎన్నారైలు భాగస్వాములు కావాలని సీఎం పిలుపు
- పర్యవేక్షణకు కాల్ సెంటర్, త్రైమాసిక సమీక్షలు, ఆడిటింగ్ ఏర్పాటు
- పీ4 కార్యక్రమ ప్రచారానికి లోగో ఎంపిక, మార్చి 30న వార్షికోత్సవ నిర్వహణ



అమరావతి (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ4 (ప్రజల భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన) కార్యక్రమం అమలు తీరుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'మార్గదర్శుల'

2లో..

## కేసీఆర్ వల్లే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు

-ఆరు గ్యారెంటీల అమలుపై అసెంబ్లీలో చర్చకు రావాలని రేవంత్ కు కవిత సవాల్

-మహిళలను కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపణ

- గోదావరి జలాలను చంద్రబాబుకు రేవంత్ గిఫ్ట్ గా ఇచ్చారని విమర్శ



2లో..

# సెప్టెంబర్ 30లోపు స్థానిక సంస్థల ఎన్నికలు

### - తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. సెప్టెంబర్ 30 లోపు నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తెలంగాణలో గతేడాది ఫిబ్రవరితోనే సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. దీనిపై దాఖలైన ఆరు పిటిషన్‌లను జస్టిస్ మాధవి బెంచ్ విచారించింది. బుధవారం తీర్పు వెల్లడించింది. తెలంగాణలో గతేడాది ఫిబ్రవరితోనే సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసింది. దీనిపై దాఖలైన ఆరు పిటిషన్‌లను జస్టిస్ మాధవి బెంచ్ విచారించింది. బుధవారం తీర్పు వెల్లడించింది. పిటిషనర్ల ఏమని వాదించారంటే గతేడాది ఫిబ్రవరితో సర్పంచుల పదవీ కాలం ముగిసిందని తెలిపారు. ఇన్ని రోజులు ఎన్నికలు నిర్వహించకుండా తాత్సారం చేస్తున్నారని కోర్టుకు విన్నవించారు. సర్పంచ్‌ల స్థానంలో ప్రత్యకే అధికారులను నియమించి పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. దీని వల్ల ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదని కోర్టు ముందు ఉదాహరణలతో ఉంచారు. మరోవైపు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కూడా రావడం లేదని వివరించారు. కేంద్రం నుంచి నిధులు వస్తాయని చాలా మంది సర్పంచ్‌లు సొంత నిధులతో అభివృద్ధి పనులు చేశారని

2లో..

## చంద్రబాబు పేరుతో

# వైసీపీ కార్యక్రమం

### - పార్టీ నేతలకు జగన్ దిశానిర్దేశం



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో టీడీపీ కూటమి పాలనకు ఏడాది పూర్తైన నేపథ్యంలో ఇక ప్రభుత్వంపై పోరాటాన్ని ఉద్ధృతం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. సూపర్ సిక్స్ హామీలను సీఎం నారా చంద్రబాబు నాయుడు అమలు చేయకుండా డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా విమర్శిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బుధవారం తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో జరిగిన వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో

2లో..

## బీఆర్ఎస్ సోషల్ మీడియా

# ప్రచారాలు పూర్తిగా అవాస్తవం

- గత ప్రభుత్వం ఎన్నికల కోసమే పథకాలు తెచ్చిందని వ్యాఖ్య
- పదేళ్ల బీఆర్ఎస్ అభివృద్ధిని 18 నెలల్లోనే చేసి చూపించామన్న టీపీసీసీ చీఫ్
- కాంగ్రెస్ పాలనలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశామని వెల్లడి
- గోదావరి-బనకచర్ల అంశంపై సమగ్ర అధ్యయనం తర్వాతే నిర్ణయం

2లో..



## తెలంగాణ రైజింగ్ 2047'

# దార్శనికతకు ప్రశంస

### - సీఎం రేవంత్‌కు బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ లేఖ

- పెట్టుబడులు, ఐటీ, ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యాలపై చర్చ
- టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్‌తో తెలంగాణ ప్రభుత్వ ఒప్పందం
- తెలంగాణ విజన్‌కు సంపూర్ణ సహకారం అందిస్తామన్న బ్లెయిర్

2లో..



## మళ్లీ అణ్వాయుధ కార్యక్రమాలు

# చేపడితే తీవ్ర పరిణామాలు

### - ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక



న్యూయార్క్ (ప్రశ్న న్యూస్) ఇరాన్ తన యురేనియం శుద్ధి కార్యక్రమాలను తక్షణమే నిలిపివేయాలని అమెరికా

2లో..

# హిమాచల్‌లో కుండపోత వర్షాలు

### - పొంగిన పార్వతి నది, జాతీయ రహదారిపై కొండచరియలు



షిమ్లా (ప్రశ్న న్యూస్) హిమాచల్ ప్రదేశ్‌లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం అస్తవ్యస్తమైంది.

2లో..

## మధ్యాహ్న భోజన పథకంలో

# ఇక నుంచి సోలార్ కిచెన్‌లు

### - సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన, అందరికీ అందుబాటులో ఉండే విద్యను అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక చర్యలకు ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో దానికి అనుగుణంగా నూతన తరగతి గదులను నిర్మించాలని అధికారులకు స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేసి, ఉన్నత ప్రమాణాలతో విద్యార్థులకు భవిష్యత్తును తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యా శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి ఈ కీలక నిర్ణయాలను ప్రకటించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి సుమారు 48 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని అధికారులు సీఎంకు వివరించారు. ప్రైవేటు పాఠశాలల అధిక ఫీజుల భారం, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధన, సౌకర్యాలపై పెరుగుతున్న నమ్మకం వంటి కారణాల వల్ల ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఈ సానుకూల పరిణామాన్ని దృష్టిలో ఉంచుకొని, విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా నూతన తరగతి గదులను

2లో..

## భారత ప్రజాస్వామ్యానికి

# ఎమర్జెన్సీ మాయని మచ్చ

- గత ఐదేళ్ల రాష్ట్ర పాలన కూడా ఓ నియంతృత్వ కేస్ స్టడీ అని విమర్శ
- విజయవాడలో "సంవిధాన్ హత్యా దివస్" కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగం
- ఎమర్జెన్సీ నాటి నిర్బంధాలను, హక్కుల ఉల్లంఘనను గుర్తుచేసిన ముఖ్యమంత్రి
- కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే సుపరిపాలన దిశగా తొలి అడుగు వేసిందని వెల్లడి
- ప్రధాని మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధిస్తామని ధీమా

3లో..




## అణు కేంద్రాలపై దాడులు

### - తీవ్ర నష్టాన్ని అంగీకరించిన ఇరాన్

2లో..



## ఎట్టకేలకు రోదసిలోకి

# శుభాంశు శుక్లా

### - 41 యేళ్ల తర్వాత అంతరిక్షంలోకి భారత వ్యోమగామి

3లో..



# ప్రధాని మోదీ 'ది ఎమర్జెన్సీ డైరీస్'

మీతో పంచుకుంటున్నాను' అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎక్స్ ( ట్విట్టర్) లో పేర్కొన్నారు. 'నాడు బాధపడిన వారంతా, తమ అనుభవాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకోవాలి. అది యువతలో చైతన్యం నింపుతుంది' అని సూచించారు. 'అప్పుడు నేను ఒక యువ ఆరెస్సెస్ ప్రచారక్‌ను ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమం నాకు ఒక గొప్ప విద్యా ప్రస్థానంగా మారింది. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఆ సమయంలో స్పష్టమైంది, అన్నివర్గాల నాయకుల నుంచి నేర్చుకునే అవకాశం నాకు దొరికింది. ఇదంతా పుస్తక రూపంలో తీసుకువచ్చిన బ్లూక్రాఫ్ట్ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు ఈ పుస్తకానికి మాజీ ప్రధాని హెచ్ డీ దేవేగౌడ ముందు మాటను రాశారు. ఆయన స్వయంగా ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖ నేత అని అన్నారు. ప్రధానమంత్రి మరో పోస్టులో 'ఈ రోజు 'సంవిధాన్ హత్యా దివస్'గా గుర్తుంచుకోవాలి. ఆ రోజు పౌర హక్కులు హరించవేయబడ్డాయి, పత్రికా స్వేచ్ఛ చీకటి గదుల్లోకి నెట్టబడింది' అని విమర్శించారు. "అంతేకాదు, పార్లమెంట్ స్వరాన్ని మూసివేశారు, న్యాయవ్యవస్థను నియంత్రించాలన్న ప్రయత్నాలు జరిగాయి. 42వ రాజ్యాంగ సవరణ దీనికి నిదర్శనం" అని అన్నారు. "ఆ సమయంలో నిర్బంధాన్ని ఎదురించి ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు కృషిచేసిన వ్యక్తులకు దేశం శిరస్సు వంచిన నమస్కారం చేస్తుంది. వారి పోరాటం వల్లే కాంగ్రెస్ తిరిగి ఎన్నికలు జరపాల్సి వచ్చింది వాళ్లు ఓడిపోయారు' అని గుర్తు చేశారు. "మనం మన రాజ్యాంగ సూత్రాలను మరింత బలపరచాలని, అలాగే 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించేందుకు ఐక్యంగా పనిచేయాలనే మా సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తున్నాం. మన దేశం అభివృద్ధిలో కొత్త శిఖరాలను అధిరోహించాలని, పేదలు, అణగారినవారి కలలు నెరవేరాలని ఆకాంక్షిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. 1975 జూన్ 25న ఇందిరా గాంధీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. జాతీయ భద్రతా ముప్పు, అంతర్జాతీయ చమురు సంక్షోభంతో ఆర్థిక వ్యవస్థ కుదేలవడం, కార్మికుల సమ్మెలతో ఉత్పత్తి దెబ్బతిందనే కారణాలను సాకుగా చూపి ఎమర్జెన్సీ విధించారు. ఈ సమయంలో రాజ్యాంగ హక్కులు మంటగలిశాయి. కోర్టుల్లో వాటిని సవాలు చేయడాన్ని కూడా నిషేధించారు. 1977 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి, జనతా పార్టీ విజయం భారత ప్రజాస్వామ్య చరిత్రలో కీలక మలుపు. దీంతో 21 నెలల అనంతరం ఎమర్జెన్సీ ముగిసింది.

# బంగారు కుటుంబాల'కు అండగా మార్గదర్శులు

గుర్తింపు, 'బంగారు కుటుంబాల' ఎంపిక వంటి కీలక అంశాలపై ఆయన ప్రధానంగా దృష్టి సారించారు. పీ4 విధానం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు చేయూత అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 19,15,771 'బంగారు కుటుంబాల'ను గుర్తించినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వీరిలో ఇప్పటివరకు 87,395 కుటుంబాలను 'మార్గదర్శులు' (స్వచ్ఛందంగా సహాయం చేసే వ్యక్తులు) దత్తత తీసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సమాజంలో చాలా మంది వివిధ రూపాల్లో పేదలకు సాయం చేయడానికి ఆసక్తి చూపుతున్నారని, అటువంటి వారికి పీ4 కార్యక్రమాన్ని ఒక మంచి వేదికగా మార్చాలని అన్నారు. 'మార్గదర్శులు'గా ఉండటానికి ముందుకు వచ్చేవారిని సంప్రదించి, వారిని 'బంగారు కుటుంబాల'తో అనుసంధానించే ప్రక్రియపై మరింత శ్రద్ధ పెట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం అమలును నిరంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా ఒక కాల్ సెంటర్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. 'మార్గదర్శులు'గా ఉండాలనుకునే వారికి అవసరమైన సమాచారం, మార్గనిర్దేశం అందించేలా వ్యవస్థలను పటిష్టం చేయాలని ఆదేశించారు. 'మార్గదర్శుల'తో 'బంగారు కుటుంబాల'ను అనుసంధానించిన తర్వాత, వారి జీవన ప్రమాణాల్లో వచ్చిన మార్పులను అంచనా వేయడానికి ప్రత్యేక సర్వేలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమం అమలులో పారదర్శకత కోసం తప్పనిసరిగా ఆడిటింగ్ నిర్వహించాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష జరపాలని, పీ4 కార్యక్రమ ప్రభావాన్ని నివేదికల రూపంలో ఎప్పటికప్పుడు 'మార్గదర్శకుల'కు కూడా తెలియజేయాలని స్పష్టం చేశారు. పీ4 కార్యక్రమ లక్ష్యాలను వివరిస్తూ, పారిశ్రామికవేత్తలు, ఎన్నారైలు, ప్రముఖులు, ఉన్నత వర్గాల వారితో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి, వారిని 'మార్గదర్శులు'గా మారేందుకు ఆహ్వానించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో 'మార్గదర్శుల' భాగస్వామ్యం పెంచేందుకు దేశంలోని ప్రముఖ 100 కంపెనీలకు చెందిన సీఈఓలు, సీవోవోలు, సీఎఫ్ఓలు, ఎండీలు, ఛైర్మన్‌లతో తానే స్వయంగా మాట్లాడి పిలుపునిస్తానని చంద్రబాబు నాయుడు తెలిపారు.

అంతేకాకుండా, దేశవిదేశాల్లో ఉన్న తెలుగువారితో వర్చువల్ విధానంలో సమావేశమై, ఈ కార్యక్రమ ప్రాముఖ్యతను, ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించి, వారిని 'మార్గదర్శులు'గా ముందుకు వచ్చేలా ప్రోత్సహిస్తానని అన్నారు. ఎన్నారైలను పీ4 కార్యక్రమానికి సలహాదారులుగా నియమించి, తద్వారా మరింత మంది ఎన్నారైలు 'మార్గదర్శకులు'గా చేరేలా ప్రోత్సహించాలనే ఆలోచన ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ సమీక్షలో భాగంగా, జీరో పావర్టీ, పీ4 కాన్సెప్ట్‌ను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు రూపొందించిన పలు లోగోలను ముఖ్యమంత్రి పరిశీలించారు. త్వరలోనే ఒక లోగోను ఖరారు చేయనున్నట్లు తెలిపారు. పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించిన మార్చి 30వ తేదీని ఏటా 'పీ4 వార్షికోత్సవం'గా నిర్వహించి, సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. అమరావతిలోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థిక, ప్రణాళికా శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్ వల్లే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు తీరు, మహిళలకు చేసిన వాగ్దానాలపై చర్చించేందుకు అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సవాల్ విసిరారు. ఇదే సమయంలో, పెన్షన్ పెంపుదల వంటి హామీలను నెరవేర్చాలని కోరుతూ ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీకి పోస్టుకార్డులు పంపే ఉద్యమానికి ఆమె శ్రీకారం చుట్టారు. గోదావరి జలాల అంశంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసరడంపై కవిత స్పందిస్తూ "యస్.. అసెంబ్లీలో కచ్చితంగా చర్చిద్దాం. అయితే, ఆరు గ్యారెంటీల అమలు, మహిళలను మోసం చేసిన అంశాలపై కూడా చర్చ జరగాలి" అని డిమాండ్ చేశారు. కేసీఆర్ దమ్ము ఏమిటో అసలు కాంగ్రెస్ పార్టీకి తెలుసు కాబట్టే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ వచ్చింది కాబట్టే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాగలిగారని ఆమె అన్నారు. ఈ విషయాన్ని విస్మరించి రేవంత్ రెడ్డి మాట్లాడటం బాధాకరమని, ఆయన మరింత హుందాగా వ్యవహరించాలని సూచించారు. చంద్రబాబును రేవంత్ పిలిచి హైదరాబాద్‌లో బిర్యానీ తినిపించి, గోదావరి నీళ్లను కానుకగా ఇవ్వాలని కవిత ఆరోపించారు. రేవంత్ రెడ్డికి అబద్దాలు చెప్పడం పరిపాటిగా మారిందని, 2016లో పోలవరం, బనకచర్ల అంశమే లేదని ఆమె వ్యాఖ్యానించారు. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం తలపెట్టరని కవిత స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీని ప్రజలు క్షమించరని ఆమె హెచ్చరించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ సంతకంతో కూడిన గ్యారెంటీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేశారని కవిత గుర్తు చేశారు. సోనియా గాంధీ ముఖం చూసి ఓట్లేసిన మహిళలను, వృద్ధులను, వికలాంగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆమె ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీల ప్రకారం పెన్షన్ మొత్తాన్ని పెంచేలా సీఎం రేవంత్ రెడ్డికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ వేలాది పోస్టుకార్డులను సోనియా గాంధీకి పంపుతున్నామని తెలిపారు. "కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తయినా ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. వృద్ధులకు రూ.2 వేల పెన్షన్ ను రూ.4 వేలకు పెంచుతామన్న హామీని విస్మరించారు. వికలాంగుల పెన్షన్ ను రూ.4 వేల నుంచి రూ.6 వేలకు పెంచకుండా మోసం చేశారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీ ఏమైంది?" అని కవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ హామీలన్నింటినీ తక్షణమే నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ పోస్టుకార్డుల ఉద్యమం ద్వారా ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేస్తామని కవిత పేర్కొన్నారు.

# సెప్టెంబర్ 30లోపు స్థానిక సంస్థల ఎన్నికలు

ఆ నిధులు రాక అప్పులు పాలయ్యారని వాపోయారు. వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోర్టుకు రిక్వెస్ట్ చేశారు. పిటిషనర్ల వాదనలు ప్రభుత్వం తరపున ఏజీ కౌంటర్ వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ అమలు చేయాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి టైం పడుతుందని పేర్కొన్నారు. అదనంగా మరో నెలరోజుల గడువు కావాల్సి ఉంటున్నారు. ఎన్నికల సంఘం తరపున కూడా వాదనలు వినిపించిన న్యాయవాది రిజర్వేషన్ల ప్రక్రియ తర్వాతే నిర్వహణ అనుకూలమవుతుందన్నారు. ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన వెంటనే ప్రక్రియ ప్రారంభిస్తామని కోర్టుకు తెలిపారు. అటు ప్రభుత్వం, ఇటు ఎన్నికల సంఘం కూడా మరో గడువు కోరాయి. అన్నింటిని పరిగణలోకి తీసుకున్న కోర్టు సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తీర్పు చెప్పింది.

# "అంజలిని చంపడం కరక్టే "

**నల్గొండ** హైదరాబాద్ శివారులోని జీడిమెట్లలో ఓ ప్రేమ జంట కలిసి తల్లిని దారుణంగా చంపిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. హత్యలో పాల్గొన్న ప్రేమికుడు "శివ" అనే వ్యక్తి స్వస్థలం నల్లగొండ జిల్లా పరిధిలోని కట్టంగూరు మండలానికి చెందిన వ్యక్తి డిజె శివ అని పిలుస్తారు. అయితే.. నిందితుడు శివ తల్లి సంతోషి మాత్రం సంచలన వ్యాఖ్యలు చేసింది. అమ్మాయి తల్లి అంజలిని చంపడం కరెక్టేనంటూ ఆమె మాట్లాడిన ఆడ్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది..

# చంద్రబాబు పేరుతో వైసీపీ కార్యక్రమం

వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జిలు, పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులు, జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ముందు టీడీపీ అధినేత చంద్రబాబు ఇచ్చిన హామీలు. అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకపోవడాన్ని ప్రజల్లో ఎండగడుతూ 'రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో' పేరుతో 5 వారాల కార్యక్రమం చేపట్టాలని పార్టీ శ్రేణులకు వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమానికి సంబంధించిన క్యూఆర్ కోడ్ ఆవిష్కరించారు. ఏడాదిలోనే ప్రభుత్వంపై ఈ స్థాయిలో వ్యతిరేకత ఎప్పుడూ చూడలేదని వైఎస్ జగన్ అన్నారు. చంద్రబాబు ప్రజలకు మంచి చేయాల్సింది పోయి ప్రజలను తప్పు దోవ పట్టించాలని చూస్తున్నారని వైఎస్ జగన్ ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం మధ్య స్పష్టంగా తేడా కనిపిస్తోందని వైసీపీ 5 ఏళ్ల పాలనలో వివక్ష లేకుండా పథకాలు అమలు చేశామని వైఎస్ జగన్ అన్నారు. టీడీపీ కూటమి పాలనలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని ఆరోపించారు. చంద్రబాబు ఏడాది కాలం పాలనలో మోసం, దగా తప్ప ఏమీ లేదన్న వైఎస్ జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన ఏ హామీని కూడా అమలు చేయలేదన్నారు. ఈ నేపథ్యంలోనే రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమం చేపడుతున్నట్లు వైఎస్ జగన్ ప్రకటించారు. చంద్రబాబు ఏడాది పాలనలో ప్రతి కుటుంబానికి జరిగిన నష్టం ఎంత? ఇంకా ఎంత నష్టం జరుగుతోంది వైసీపీ ప్రభుత్వం ఉండి ఉంటే, ఎంత ప్రయోజనం ఉండేదో ప్రజలకు వివరించాలని వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చంద్రబాబు మ్యానిఫెస్టోలో ఏం చెప్పారు? ఇప్పుడెలా మోసం చేస్తున్నారనదే దానిపై గ్రామ గ్రామాన, రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో పేరుతో కార్యక్రమం చేపట్టాలని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు చంద్రబాబు, జగన్ చేస్తున్నవే కాకుండా. అంతకు మించి ఇస్తానన్నారని ప్రతి ఇంటికి టీడీపీ నాయకులు, కార్యకర్తలను పంపించి ఆ కుటుంబంలో ఎవరెవరికి ఏ పథకం వర్తిస్తుంది. దాని వల్ల ఎంతెంత ప్రయోజనమో చెప్తూ బాండ్లు పంచారని వైఎస్ జగన్ అన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి కింద ఇంతింత వస్తుందంటూ బాండ్లు పంచారని వాటిపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సంతకాలు కూడా చేశారని వైఎస్ జగన్ ఆరోపించారు. బాండ్లు ఇచ్చి, ప్రలోభాలు పెట్టి, పచ్చి మోసం చేశారన్న వైఎస్ జగన్ అవన్నీ ఇప్పుడు రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమం ద్వారా ప్రజల్లో ప్రస్తావించాలని వైసీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఐదు వారాల పాటు జరిగే ఈ కార్యక్రమం కోసం వైసీపీ క్యూఆర్ కోడ్ కూడా ఆవిష్కరించింది. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్లు. పార్టీ జిల్లా అధ్యక్షులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తారు. ఆ తర్వాత రెండు బటన్లు నొక్కితే, చంద్రబాబు నాయుడు మ్యానిఫెస్టో, బాండ్లు వస్తాయి. మరో బటన్ నొక్కితే, ఒక్కో కుటుంబం ఎంత మేరకు నష్టపోయిందో వస్తుంది. రెండో దశలో నియోజకవర్గ స్థాయిలో, మూడో దశలో మండల స్థాయిలో ఈ కార్యక్రమం ఉంటుంది. నాలుగో దశలో గ్రామస్థాయిలో క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాలని అందరికీ అర్థమయ్యేలా వివరించాలని వైఎస్ జగన్ సూచించారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన తర్వాత, ప్రజాగళం. సూపర్‌సిక్స్ హామీలతో పాటుగా చంద్రబాబు చేసిన మోసం వివరాలు వస్తాయన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు పంచిన బాండ్లు సిద్ధంగా ఉంచుకోవాలని పార్టీ కార్యకర్తలకు వైఎస్ జగన్ సూచించారు.

# బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారాలు పూర్తిగా అవాస్తవం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు ఎంతమాత్రం విశ్వసించవద్దని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టారు. "కాంగ్రెస్ హయాంలో రాష్ట్రంలో సాగుతున్న సామాజిక న్యాయం మరే ప్రభుత్వ హయాంలోనూ జరగలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే పథకాలను ప్రవేశపెట్టింది. దీనికి నిదర్శనమే హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో హడావుడిగా దళితబంధు పథకాన్ని తీసుకురావడం" అని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతంగా పరిపాలన అందిస్తోందని, దీనిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నాయకులు సామాజిక మాధ్యమాల్లో కట్టుకథలతో దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి కంటే, కేవలం 18 నెలల తమ కాంగ్రెస్ పాలనలోనే ఎక్కువ అభివృద్ధి చేసి చూపించామని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. "పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పరిస్థితి ఏమిటో, వారి పాలనలో రాష్ట్రం ఎంత నష్టపోయిందో ప్రజలందరికీ బాగా తెలుసు. రాష్ట్ర ప్రజల అవసరాలను, రాష్ట్ర హక్కులను గత ప్రభుత్వం పూర్తిగా తాకట్టుపెట్టింది" అని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన అంశంపై తమ ప్రభుత్వం లోతుగా అధ్యయనం చేస్తోందని, అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే దీనిపై ఒక స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజలకు వాస్తవాలు వివరించి, భారాస చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# తెలంగాణ రైజింగ్ 2047' దార్శనికతకు ప్రశంస

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును సరికొత్త పథంలో నడిపించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన 'తెలంగాణ రైజింగ్ – 2047' దార్శనికతకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఈ అద్భుతమైన లక్ష్యాలు, ప్రణాళికలు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని ప్రశంసిస్తూ, యూకే మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక లేఖ రాశారు. ఇది తెలంగాణ ప్రభుత్వం దూరదృష్టితో కూడిన పాలనకు, రాష్ట్ర అభివృద్ధి సంకల్పానికి ఒక బలమైన సంకేతం. ఇటీవల ఢిల్లీ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టోనీ బ్లెయిర్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలోనే తెలంగాణ రైజింగ్ 2047 విజన్ గురించి.. దానిలో పొందుపరిచిన కీలక అంశాల గురించి రేవంత్ రెడ్డి సమగ్రంగా వివరించారు. ఈ దార్శనికత ప్రధానంగా 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది కేవలం ఆర్థిక వృద్ధిని మాత్రమే కాకుండా, పెట్టుబడులను విరివిగా ఆకర్షించడం, వ్యవసాయ రంగంలో రైతులకు, సామాజిక పురోగతిలో మహిళలకు, భవిష్యత్తుకు మార్గదర్శకులైన యువతకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ సమ్మిళిత అభివృద్ధిని సాధించాలనే లక్ష్యాన్ని కలిగి ఉంది. ఈ విజన్ డాక్యుమెంట్, మౌలిక సదుపాయాల కల్పన, అత్యాధునిక ఐటీ రంగ అభివృద్ధి, ఇతర కీలక రంగాలలో నిర్దేశించుకున్న లక్ష్యాలను, వాటిని సాధించుకునే స్పష్టమైన వ్యూహాలను వివరిస్తుంది. ఇది పర్యావరణ పరిరక్షణ, సుస్థిరాభివృద్ధికి కట్టుబడి ఉండాలని కూడా సూచిస్తుంది. ఈ కీలక భేటీ సందర్భంగానే, తెలంగాణ రైజింగ్ విజన్ రూపకల్పన, అమలుకు సంబంధించి టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్ (టీబీఐజీసీ) సంస్థతో తెలంగాణ ప్రభుత్వం ఒక 'లెటర్ ఆఫ్ ఇంటెంట్' (అంగీకార పత్రం) చేసుకుంది. ఇది తెలంగాణ అభివృద్ధి ప్రణాళికలకు అంతర్జాతీయ స్థాయి నిపుణుల సహకారాన్ని పొందడానికి మార్గం సుగమం చేస్తుంది. టీబీఐజీసీ ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలకు, సంస్థలకు మెరుగైన పాలనా విధానాలను రూపొందించడంలో, ఆధునిక సవాళ్లను ఎదుర్కోవడంలో నిపుణుల సహాయాన్ని అందిస్తుంది. తద్వారా రాసిన లేఖలో, తెలంగాణ విజన్‌లోని స్పష్టత, నిర్దేశించుకున్న లక్ష్యాలు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయంటూ టోనీ బ్లెయిర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. తెలంగాణ దార్శనికతకు అనుగుణంగా లక్ష్యాల సాధనకు భారతదేశంలోని టీబీఐజీసీ ప్రతినిధులు ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరిస్తారని ఆయన తెలిపారు. తదుపరి కార్యాచరణపై ఏవైనా సందేహాలుంటే తెలంగాణ అధికారులు టీబీఐజీసీ భారత ప్రతినిధిని సంప్రదించవచ్చని ఆ లేఖలో టోనీ బ్లెయిర్ పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్ %–% 2047 డాక్యుమెంట్ ఆవిష్కరణ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు కూడా ఆయన వెల్లడించారు. ఈ అంతర్జాతీయ సహకారం, తెలంగాణను దేశంలోనే కాకుండా, ప్రపంచ పటంలో ఒక ఆదర్శవంతమైన, ప్రగతిశీల రాష్ట్రంగా నిలపడానికి దోహదపడుతుంది.

# కేజీవి లో డార్మెటరీ గదులకు శంకుస్థాపన చేసిన మంత్రి వివేక్

**మంచిర్యాల** బుధవారం నాడు మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం× లో ×రూ. 82 లక్షల నిధులతో నిర్మించనున్న అదనపు డార్మెటరీ గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన× కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి ×డా. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శిక్షా రంగ అభివృద్ధిలో బాలికలకు మరింత అనుకూల వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమాజంలో బాలికల విద్యాభివృద్ధి ద్వారానే సమానత్వం సాధ్యమవుతుందన్న దృక్పథంతో ఈ ప్రాజెక్టును తీసుకొచ్చామని మంత్రి పేర్కొన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ శ్రీ కుమార్ దీపక్, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థినులు, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# మళ్లీ అణ్వాయుధ కార్యక్రమాలు చేపడితే తీవ్ర పరిణామాలు

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. టెహ్రాన్ మరోసారి అణ్వాయుధ కార్యక్రమాల దిశగా అడుగులు వేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని, దాడులు చేయడానికి కూడా వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ మద్దతు ఉన్న సాయుధ ముఠాల ఆర్థిక వనరులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులను ముమ్మరం చేసిన ప్రస్తుత తరుణంలో ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఇటీవల ఇజ్రాయెల్ వాయుసేన దక్షిణ లెబనాన్‌లో జరిపిన దాడిలో అల్ సాదిక్ కరెన్సీ ఎక్స్ఛేంజి అధిపతి అబ్దుల్లా బక్రి హతమయ్యారు. ఇరాన్‌కు చెందిన ఖుద్స్ ఫోర్స్ నుంచి హెజ్‌బొల్లాకు నిధులు మళ్లించడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ట్రంప్ హెచ్చరికలు ఇరాన్‌పై మరింత ఒత్తిడిని పెంచేవిగా ఉన్నాయి. మరోవైపు, డొనాల్డ్ ట్రంప్ సామాజిక మాధ్యమాల్లో చేసిన ఒక పోస్ట్ కూడా చర్చనీయాంశమైంది. "ఇరాన్, ఇజ్రాయెల్ రెండు దేశాలు కూడా యుద్ధం ఆగాలని సమానంగా కోరుకున్నాయి. ఇరాన్ అణుకేంద్రాలు, అణు సామర్థ్యాలను ధ్వంసం చేయడం నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఆ తర్వాతే యుద్ధాన్ని ఆపాను" అని ట్రంప్ ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు.

**- పుతిన్ సాయాన్ని తిరస్కరించా: ట్రంప్**

ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో కాల్పుల విరమణకు తాను మధ్యవర్తిత్వం వహించి సాయం చేస్తానని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రతిపాదించినట్లు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. అయితే, ఆ ప్రతిపాదనను తాను సున్నితంగా తిరస్కరించినట్లు తెలిపారు. నెదర్లాండ్స్‌లో త్వరలో ప్రారంభం కానున్న నాటో సదస్సుకు వెళుతున్న సందర్భంగా 'ఎయిర్‌ఫోర్స్ వన్' విమానంలో ఆయన జర్నలిస్టులతో ఈ విషయాలను పంచుకున్నారు. "రష్యాతో ఒక ఒప్పందం కుదుర్చుకోవాలని నేను భావిస్తున్నాను. ఇటీవల పుతిన్ నాకు ఫోన్ చేసి 'ఇరాన్ యుద్ధం విషయంలో మీకు ఏమైనా సాయం చేయమంటారా?' అని అడిగారు. ఇరాన్ విషయంలో నాకు మీ సహాయం అవసరం లేదని స్పష్టంగా చెప్పాను. మీ (రష్యా) విషయంలోనే నాకు సహాయం కావాలి" అని పుతిన్‌తో అన్నట్లు ట్రంప్ వివరించారు. నాటో సదస్సులో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యే అవకాశాలున్నాయని కూడా ట్రంప్ తెలిపారు. ప్రస్తుతం జెలెన్‌స్కీ ఎన్నడూ లేనంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారని ఆయన అభిప్రాయపడ్డారు. గత మూడేళ్లుగా కొనసాగుతున్న రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి త్వరలోనే ముగింపు పలికి, ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిర్చేందుకు కృషి చేస్తానని ట్రంప్ ప్రకటించారు. గత వారంలోనే ఈ యుద్ధంలో సుమారు ఆరు వేల మంది సైనికులు మరణించినట్లు ఆయన పేర్కొన్నారు.

# హిమాచల్‌లో కుండపోత వర్షాలు

పార్వతి నది ప్రమాదకర స్థాయిలో ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. అయితే, ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని స్థానిక యంత్రాంగం తెలిపింది. అనేక చోట్ల చెట్లు కూలిపోయాయి. నిర్మాండ్ సబ్–డివిజనల్ మేజిస్ట్రేట్ (ఎస్డీఎం) మన్మోహన్ సింగ్ మాట్లాడుతూ, కుండపోత వర్షాల వల్ల వరద లాంటి పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. అయితే, ఇప్పటివరకు ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు, హిందుస్థాన్–టిబెట్ జాతీయ రహదారి (ఎన్ హెచ్ 5)పై జఖ్రీ వద్ద కొండచరియలు విరిగిపడటంతో ఆ మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

**- లార్జీ జలవిద్యుత్ ప్రాజెక్టు వద్ద పటిష్ట చర్యలు**

ఏడు దశాబ్దాలలో అత్యంత తీవ్రమైన వరదలను చవిచూసిన కులు జిల్లాలోని 126 మెగావాట్ల లార్జీ జలవిద్యుత్ ప్రాజెక్టును గత నెలలోనే దాదాపు రూ. 250 కోట్ల వ్యయంతో ఆధునీకీకరించి ప్రారంభించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఈ ప్రాజెక్టు వద్ద భవిష్యత్తులో వరదల వల్ల నష్టం జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. కొండచరియలు విరిగిపడటం, శిథిలాలు పడటం వంటి ప్రమాదాలను తగ్గించడానికి సర్జ్ షాఫ్ట్ గేట్ల దగ్గర కేబుల్ నెట్‌లు, రాక్‌ఫాల్ బారియర్‌ల ఏర్పాటుతో సహా వాలు స్థిరీకరణ పనులు పూర్తయ్యాయని ప్రభుత్వం పేర్కొంది. పవర్‌హౌస్ ప్రవేశ ద్వారం వద్ద కూడా ఇదే తరహా పనులు కొనసాగుతున్నాయని వివరించింది. అంతేకాకుండా, అధిక వరదల సమయంలో నీరు లోపలికి ప్రవేశించకుండా ప్రధాన యాక్సెస్ టన్నెల్ వద్ద ఒక గేట్‌ను ఏర్పాటు చేశారు. అత్యవసర నిష్క్రమణ సొరంగం వద్ద కూడా ఇదే విధమైన గేటును నిర్మిస్తున్నారు. దీనికి సహాయక సివిల్ పనులతో సురక్షితమైన, నీరు చొరబడని వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# మధ్యాహ్న భోజన పథకంలో ఇక నుంచి సోలార్ కిచెన్‌లు

వేగంగా నిర్మించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇది విద్యార్థులకు సౌకర్యవంతమైన అభ్యసన వాతావరణాన్ని కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా, ప్రత్యేక అవసరాలున్న పిల్లల కోసం పాఠశాలల్లో అందుకు అనుగుణంగా వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ర్యాంపులు, ప్రత్యేక టాయిలెట్లు, వారికి అవసరమైన అభ్యసన సామగ్రిని అందుబాటులోకి తేవడం ద్వారా సమ్మిళిత విద్యను ప్రోత్సహించాలనేది ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకంపై కూడా ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. భోజనం తయారుచేసే మహిళలు గ్యాస్, కట్టెల పొయ్యిల వల్ల ఎదుర్కొంటున్న కష్టాల నుంచి వారికి విముక్తి కల్పించాలని ఆయన అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి సోలార్ కిచెన్ల ఏర్పాటుపై తక్షణమే దృష్టి సారించాలని ఆదేశించారు. సోలార్ కిచెన్లు పర్యావరణహితమైనవే కాకుండా వంట చేసేవారి ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. ఇది ఇంధన ఖర్చులను తగ్గిస్తాయి. పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య ఉన్న వ్యత్యాసంపై ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి పాసైన ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలని సూచించారు. ఇది డ్రాపౌట్లను తగ్గించి, ఉన్నత విద్యలో ప్రవేశాలను పెంచుతుంది.

ఇంటర్మీడియట్ అనంతరం విద్యార్థులు జీవనోపాధికి అవసరమైన నైపుణ్య ఆధారిత కోర్సుల్లో శిక్షణ పొందవచ్చని, తద్వారా వారి భవిష్యత్తుకు భరోసా ఉంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. వృత్తి విద్యా కోర్సులు, ఐటీఐలు, ఇతర స్వల్పకాలిక నైపుణ్య అభివృద్ధి కోర్సులను ప్రోత్సహించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచవచ్చని ఆయన అన్నారు. చివరగా జిల్లాల్లోని అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం ఆదేశించారు. ఈ సందర్శనల ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించడానికి వీలవుతుంది. ఇది విద్యా శాఖ పనితీరును మెరుగుపరచి, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలవుతున్నాయో లేదో పర్యవేక్షించడంలో సహాయపడుతుంది. ఈ సమగ్ర విధానం తెలంగాణలో విద్యా రంగాన్ని కొత్త పుంతలు తొక్కిస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

# అణు కేంద్రాలపై దాడులు

టెహ్రాన్ (ప్రశ్న న్యూస్) ఇటీవల తమ దేశంలోని కీలక అణు కేంద్రాలపై అమెరికా జరిపిన దాడుల కారణంగా తీవ్ర నష్టం వాటిల్లినట్లు ఇరాన్ అంగీకరించింది. ఈ దాడుల ప్రభావంపై తొలుత భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనప్పటికీ, ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘయీ స్వయంగా ఈ విషయాన్ని ధ్రువీకరించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఏఈఏ) తీరుపై కూడా ఇరాన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇరాన్‌లోని ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్‌లలో ఉన్న మూడు ప్రధాన అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా ఇటీవల దాడులకు పాల్పడింది. 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్' పేరిట జరిగిన ఈ దాడుల్లో బీ–2 స్పిరిట్ బాంబర్లను, శక్తివంతమైన బంకర్ బస్టర్ బాంబులను, టోమహాక్ క్షిపణులను అమెరికా ప్రయోగించింది. ఇజ్రాయెల్ కూడా ఈ దాడుల్లో పాల్గొన్నట్లు వార్తలు వచ్చాయి. ఈ దాడులతో ఇరాన్ అణుకేంద్రాలు పూర్తిగా నాశనమయ్యాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ ప్రకటించారు. అయితే, తొలినాళ్లలో చైనాకు చెందిన నిపుణులు మాత్రం అమెరికా ప్రయోగించిన బాంబుల స్థాయి, అణు కేంద్రాలను పూర్తిగా ధ్వంసం చేయడానికి సరిపోదని అభిప్రాయపడ్డారు. ఇరాన్‌కు పరిమితంగానే నష్టం వాటిల్లిందని కొన్ని ఇంటెలిజెన్స్ నివేదికలు కూడా సూచించాయి. ఈ ఊహాగానాల నేపథ్యంలో, ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘయీ ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. అమెరికా దాడుల వల్ల తమ అణు కేంద్రాలకు తీవ్రమైన నష్టం వాటిల్లిన మాట వాస్తవమేనని ఆయన అంగీకరించారు. "పదేపదే జరిగిన దాడులతో మా అణు కేంద్రాలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నది మాత్రం స్పష్టం" అని బఘయీ తెలిపారు. అయితే, నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

ఇరాన్ అణు సంస్థ, ఇతర సంబంధిత ఏజెన్సీలు ప్రస్తుతం పరిస్థితిని, నష్టాన్ని అంచనా వేస్తున్నాయని ఆయన వివరించారు. మరోవైపు, తమ అణు కేంద్రాలపై జరిగిన దాడుల విషయంలో అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఏఈఏ) వ్యవహరించిన తీరుపై ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ అణు కేంద్రాల భద్రతకు పూర్తిస్థాయిలో హామీ ఇచ్చే వరకు ఐఏఈఏకు అందిస్తున్న సహకారాన్ని నిలిపివేయాలని ఇరాన్ పార్లమెంట్ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ విషయంపై పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ ఘలిబాఫ్ మాట్లాడుతూ, "ఇరాన్ అణు కేంద్రాలపై జరిగిన దాడులను ఖండించడానికి ఐఏఈఏ నిరాకరించింది. దీనిద్వారా ఆ సంస్థ తన విశ్వసనీయతను వేలానికి పెట్టినట్లయింది" అని విమర్శించారు.

# ఆషాఢం.. శుభకార్యాలకు విరామం

- నేటి నుంచి ఆషాఢం ప్రారంభం
- దక్షిణాయన ప్రవేశం ఈ మాసంలోనే
- తొలి ఏకాదశితో పండుగలు ప్రారంభం







మేడ్చల్ (ప్రశ్న న్యూస్) వైశాఖ, జ్యేష్ఠమాసాలు వివాహాలు, గృహప్రవేశాలు, ఉపనయనాలు వంటి శుభకార్యాలతో కళకళలాడితే ఆషాఢమాసం వాటన్నింటికీ విరామం ప్రకటించే మాసం. ఈ నెల నుంచి ఆషాఢమాసం ప్రారంభం కానుంది. తెలుగు సంవత్సరంలో వచ్చేటు వంటి నాలుగవ నెల ఆషాఢమాసం. ఈ నెలలో పౌర్ణమి రోజు చంద్రుడు పూర్వాషాఢ, ఉత్తరాషాఢ నక్షత్రాలకు దగ్గరలోకి వస్తాడు కనుక దీన్ని ఆషాఢమాసంగా పిలుస్తారు. సంక్రాంతి నుంచి ప్రారంభమైన ఉత్తరాయనం ఈ నెలలో పూర్తయి దక్షిణాయనం ప్రారంభమవుతుంది. సహజంగా ఉత్తరాయనం మానవులకు సంబంధించిన శుభకార్యాలకు, దక్షిణాయనం దేవతలకు సంబంధించిన పండుగలకు నెలవని పెద్దలు చెబుతారు. దీంతో ఈ ఆషాఢమాసం నుంచే పండుగలు ప్రారంభమవుతాయి. ఆషాఢ మాసంలో వచ్చేటువంటి శుద్ధ ఏకాదశిని 'తొలి ఏకాదశి' పర్వదినంగా జరుపుకుంటాం. ఇక ఈ నెలలో వచ్చే పౌర్ణమిని 'గురుపౌర్ణమి'గా పిలుస్తాం. ఈ నెలలోనే తిరుప్పావై రచించిన గోదాదేవి జన్మించింది. ఆషాఢ శుద్ధ చతుర్దశి ఆమె జన్మదినం. వైష్ణవులు దీన్ని పర్వదినంగా పరిగణిస్తారు. ఇక ఈ నెలలో వచ్చే బహుళ చవితిని సంకటహర చతుర్థిగా పిలుస్తారు. ఈ సంకటహర చతుర్థిరోజు విఘ్నేశ్వరునికి గరిక, తెల్ల జిల్లేడు పూలతో పూజచేస్తే సకల శుభాలు కలుగుతాయని, తలపెట్టిన కార్యక్రమాల్లో సంకటాలు ఎదురు కావని పురాణాలు చెబుతాయి. ఇక ఆషాఢ బహుళ ఏకాదశిని 'కామద ఏకాదశి'గా పిలుస్తారు. ఆ రోజు పరమేశ్వరుని పూజించడం ఎంతో ప్రాశస్త్యం. ఆ తర్వాత మూడు రోజులకు వచ్చే చతుర్దశి 'మాసశివరాత్రి'. ఈ మాస శివరాత్రి రోజున పరమశివునికి పంచామృతాభిషేకం సకల శుభకరం. ఈ విధంగా చూసినపుడు ఆషాఢ మాసంలో వివాహాది శుభకార్యాలకు విరామం పలికినప్పటికీ, ఎన్నో విశిష్టమైన పండుగలకు నెలవు ఈ ఆషాఢమాసం.

**చాతుర్మాస్య దీక్ష :**

ఆషాఢమాసం మొదలు చాలామంది ఆధ్యాత్మిక వేత్తలు చాతుర్మాస్య దీక్షను నాలుగు నెలలపాటు చేపడతారు. అంటే ఆషాఢం, శ్రావణం, భాద్రపదం, ఆశ్వీయుజ మాసాల్లో ఈ దీక్ష జరుగుతుంది. ఈ దీక్షా సమయంలో శాకవ్రతం చూస్తూ కేవలం ఆకుకూరలు, కంద, చేమ వంటి వాటితోనే వారు భోజనం చేస్తారు. ఇక ఈ చాతుర్మాస్య దీక్షలో ఒక్కో నెలలో ఒక్కో పదార్థాన్ని తినటం వారు మానేస్తారు.

ఆషాఢంలో ఆకుకూరలు, శ్రావణ మాసంలో పెరుగు, భాద్రపద మాసంలో పాలు, ఆశ్వీయుజం నుంచి కార్తీకం వరకు పప్పుదినుసులను తినరు. ఈ విషయంలోనూ పెద్దలు ఆరోగ్య సూత్రాన్ని మిళితం చేసి ఆధ్యాత్మికతను జోడించారు. ఆషాఢమాసం వానలు పడే కాలం కావడంతో ఈ కాలంలో ఆకుకూరల మీద క్రిమికీటకాలు ఎక్కువగా చేరతాయి. దీంతో ఈ మాసంలో ఆకు కూరలను తినడం మానేస్తారు. ఇక శ్రావణమాసంలో ఎక్కువగా పండుగలు, వ్రతాలు ఉండటం షడ్రసోపేతమైన భోజనం ఉంటుంది కనుక, ఎసిడిటీని కలుగజేసే పెరుగును ఈ మాసంలో త్యజిస్తారు. సహజంగా భాద్రపద మాసంలో గేదెలు, ఆవులు ఎదయ్యే కాలం. కనుక ఈ మాసంలో పాలను విడిచిపెడతారు. ఈ విధంగా ఆషాఢమాసం నుంచి చాతుర్మాస్య దీక్షా వ్రతం కూడా ప్రారంభమవుతుంది.

**పితృదేవతలకు ప్రత్యేక కాలం :**

శుభకార్యాలు జరపడానికి వీల్లేని శూన్యమాసమైన ఆషాఢమాసం పితృదేవతలకు ఎంతో విశేషమైన మాసం. అంటే తల్లిదండ్రులు చనిపోయిన వారు ఈ మాసంలో ఏదేని నది ఒడ్డున తర్పణం చేస్తే ఎంతో మంచిది. పాదరక్షలు, గొడుగు, ఉప్పు వంటివి ఈ మాసంలో బ్రాహ్మణుడికి దానం చేయడం వల్ల మన పితృదేవతలు పుణ్యలోకాలను చేరుకుంటారని పెద్దలు చెబుతారు. ఈ విధంగా చూసినపుడు ఈ ఆషాఢమాసంలో ఎటువంటి శుభకార్యాలు లేకపోయినప్పటికీ, అటు అనేక విశేషమైన పండుగ రోజులు, ఆరోగ్య సంబంధమైన విషయాలు, పితృదేవతా సంబంధమైన కార్యక్రమాలకు ఆషాఢమాసం నెలవుగా చెప్పొచ్చు.

**గోరింటాకు పండాలి, గోదారమ్మ నిండాలి :**

ఆషాఢమాసంలో గోరింటాకుకు విశేషమైన ప్రత్యేకత ఉంది. ఈ మాసంలో ఆడవాళ్లు కనీసం ఒక్కసారైనా గోరింటాకును పెట్టుకోవాలని పెద్దలు చెబుతారు. సహజంగా ఆషాఢమాసంలో అత్త అల్లుళ్లు, అత్త కొత్త కోడలు ఎదురుపడకూడని అంటారు. ఈ మాసంలో పడే వర్షాలకు కొత్త కొత్త సూక్ష్మక్రిములు పుడుతూ కొత్త రోగాలను కలుగజేస్తాయి. మాఘమాసంలో అంటే దాదాపుగా ఫిబ్రవరి నెలలో వివాహం అయిన అమ్మాయి, ఈ నెలలో గర్భవతిగా ఉంటుంది కనుక, ఈ సూక్ష్మక్రిములు ఆమెకు, కడుపులోని బిడ్డకు హాని చేస్తాయని, ఆమె పుట్టింట్లో తల్లి సంరక్షణలో ఉంటే ఎక్కువగా నీటిలో తడవటం, పనులు చేయడం వంటి శ్రమ లేకుండా విశ్రాంతి తీసుకుని ఆరోగ్యంగా ఉంటుందని ఈ నియమాన్ని పెద్దవాళ్లు పెట్టారు. పెద్దలు ఏ ఆరోగ్య నియమం పెట్టినా దాన్ని ఆధ్యాత్మిక భావంతో జోడించి చెబితే అందరూ ఆచరిస్తారు. అందుకే ఈ నియమానికి కూడా ఆధ్మాత్మికతను పెద్దలు జోడించారు. అదేమిటంటే శ్రీ మహావిష్ణువు సంవత్సరంలో ఆరు నెలలు యోగనిద్రలో ఉంటారు. మరో ఆరునెలలు మెలకువలో ఉంటారు. ఈ ఆషాఢ మాసం నుంచి ఆరు నెలలు ఆయన పాలకడలిలో శేషతల్పంపై శయనిస్తారు. దీంతో ఆషాఢ మాసాన్ని శూన్యమాసం అని పిలుస్తారు. విష్ణుతేజం ఈ నెలలో బాగా తక్కువగా ఉంటుందని, ఇటువంటి సమయంలో వైశాఖ, జ్యేష్ఠమాసాల్లో వివాహం అయిన దంపతులు కలవకూడదని ఒక శాస్త్ర నియమంగా పెట్టారు. దీంతో కొత్తగా పెళ్లైన వధువు ఈ మాసంలో పుట్టింటికి చేరుకుంటుంది. పుట్టింట్లో ఎంచక్కా తన తోబుట్టువులతో కలిసి గోరింటాకు పెట్టుకోవటం గతంలో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిలో కనిపించేది. గోరింటాకు యాంటీ బాక్టీరియాగా పనిచేస్తుంది. ఈ కాలంలో ఆడవారి చేతులు, కాళ్లు ఎక్కువగా నీటిలో తడిసి ఆ నీటిలోని బాక్టీరియా వారి చేతుల గుండా, కాళ్లగుండా శరీరంలోకి ప్రవేశించే ప్రమాదం ఉంది. అందువల్ల ఈ మాసంలో గోరింటాకును కాళ్లకు, చేతులకు పెట్టుకోవటం వల్ల బాక్టీరియా బారిన పడకుండా ఉంటారనే ఆరోగ్యసూత్రం ఇందులో ఉంది

## ఎట్టకేలకు రోదసిలోకి శుభాంశు శుక్లా

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రపంచ అంతరిక్ష యాత్రలో మరో సువర్ణాధ్యయం లిఖించబడింది. భారతీయులు గర్వంతో తలెత్తుకునే రోజు రానే వచ్చింది. ఎట్టకేలకు భారత్ కు చెందిన వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్రకు బయలు దేరారు. ఆయనతో పాటు వివిధ దేశాలకు చెందిన మరో ముగ్గురు అస్ట్రోనాట్స్ స్పేస్ ఎక్స్ కు చెందిన యాక్సియం -4 రోదసిలోకి వెళ్లారు. ఇప్పటి వరకూ ఏడు సార్లు వాయిదా పడుతూ వచ్చిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్రకు ఎట్టకేలకు వాతావరణం సహా అన్ని అనుకూలించడంతో ఎట్టకేలకు అంతరిక్ష యాత్ర మొదలైంది. అమెరికా కు చెందిన నాసా వెల్లడించిన వివరాల ప్రకారం, యాక్సియం-4 మిషన్ ప్రయోగం భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం కౌంట్ డౌన్ పూర్తి కావడంతో 12 గంటల 1 నిమిషానికి నింగిలోకి యాక్సియం 4 నిప్పులు చిమ్ముతూ దూసుకెళ్లింది. ఫ్లోరిడాలోని నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ ఈ ప్రయోగానికి వేదికగా నిలిచింది. ఈ వ్యోమనౌక గురువారం సాయంత్రం 4:30 గంటలకు దాదాపు 28 గంటల తర్వాత అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో అనుసంధానం అవుతుందని నాసా తెలిపింది. ఈ ప్రతిష్ఠాత్మక యాత్రను అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్' నిర్వహిస్తోంది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో, నాసా, ఐరోపా అంతరిక్ష సంస్థ ఈఎస్ఏలు ఈ మిషన్‌లో కీలక భాగస్వాములుగా ఉన్నాయి. ఫాల్కన్-9 రాకెట్ ఈ స్పేస్ క్యాప్సూల్‌ను నింగిలోకి మోసుకెళ్లింది. ఇందులో శుభాంశు మిషన్ పైలట్‌గా కీలక బాధ్యతలు ఆయనపైనే ఉన్నాయి. మొత్తం మిషన్ కు ఆయనే గ్యాంగ్ లీడర్ అని చెప్పాలి. శుభాంశు శుక్లా నేతృత్వంలోని బృందం అక్కడ 14 రోజుల పాటు బస చేస్తుంది. ఈ సమయంలో వారు భారరహిత స్థితిలో పలు కీలకమైన శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహిస్తారు. అంతేకాకుండా అంతరిక్షం నుంచే భారత ప్రధాని నరేంద్ర మోదీ, పాఠశాల విద్యార్థులు, ఇతరులతో ముచ్చటిస్తారు. వాస్తవానికి ఈ ప్రయోగం ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అయితే మే 29నే జరగాల్సి ఉండగా, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది.

అన్ని అడ్డంకులను అధిగమించి ఇప్పుడు ప్రయోగానికి అన్ని ఏర్పాట్లు పూర్తై నింగిలోకి అది కూడా భారత శాస్త్రవేత్త కనుసన్నల్లో ఈ ప్రయోగ జరగడం భారతీయులందరికి గర్వకారణమనే చెప్పాలి. ఈ ప్రయోగం 2027 భారత్ చేపట్టబోయే గగన్ యాన్ ప్రయోగానికి ఉపయోగపడనుంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఇస్రో తరుపున శుభాంశు శుక్లా ఏడు ప్రయోగాలు చేయనున్నారు. ముఖ్యంగా అంతరిక్ష యాత్రల వల్ల పోషకాహారం, మన నాడీ వ్యవస్థ పనితీరుకు సంబంధించిన ప్రయోగాలున్నాయి. భార రహిత స్థితిలో ఎముకలు, కండరాలు, గుండె, రక్తనాళాలు , మన రోగ నిరోధక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం చూపనున్నాయనేది ఇందులో తేల్చనున్నారు. అంతేకాదు ఈ కేంద్రంలో 31 దేశాలకు సంబంధించి 60 కి పైగా శాస్త్రీయ ప్రయోగాలు చేయనున్నారు. దీంతో భవిష్యత్తులో అంతరిక్ష ప్రయాణాలు చేయాలనుకునే వారి కోసమే కాదు.. ఇతరత్రా ఉద్దేశ్యాల కోసమే ఈ ప్రయోగాలు చేయనున్నట్టు సమాచారం. 1984లో సోవియట్ యూనియన్ రష్యా సహకారంతో ఇంటర్‌కాస్మోస్‌ప్రోగ్రామ్ కింద సోయుజ్ టి-11 వ్యోమనౌకలో రాకేశ్ శర్మ అంతరిక్ష యాత్ర చేసారు. ఆ తర్వాత 41 యేళ్లకు శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్రకు వెళ్లారు.

## భారత ప్రజాస్వామ్యానికి ఎమర్జెన్సీ మాయని మచ్చ

అమరావతి (ప్రశ్న న్యూస్) భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని, అటువంటి నియంతృత్వ పోకడలు, అహంకారం ప్రజాస్వామ్యంలో ఎప్పటికీ చెల్లవని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి రాజ్యాంగ మూల సిద్ధాంతాలను ఎవరూ విస్మరించరాదని ఆయన హితవు పలికారు. దేశంలో ఎమర్జెన్సీ విధించి నేటికి (జూన్ 25) 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన "సంవిధాన్ హత్యా దివస్" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, 1975 జూన్ 25వ తేదీ భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన రోజని, దేశ చరిత్రలోనే అదొక చీకటి దినమని అభివర్ణించారు. "అది భారత రాజ్యాంగాన్ని, ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసిన రోజు. ఏకంగా 21 నెలల పాటు దేశమంతటా అత్యవసర పరిస్థితి విధించారు. ఇది తప్పు అని ప్రశ్నించిన వారిని జైళ్లలో పెట్టారు, సామాన్యులను హింసించారు, న్యాయ వ్యవస్థలను కబళించారు. ఇలా ఎన్నో అరాచకాలకు పాల్పడ్డారు" అని చంద్రబాబు ఆనాటి పరిస్థితులను గుర్తుచేశారు.

1975 జూన్ 12న అలహాబాద్ కోర్టు ఎన్నిక చెల్లదని తీర్పునిచ్చినా, సుప్రీంకోర్టు ఆపద్ధర్మ ప్రభుత్వంగా కొనసాగి ప్రజల వద్దకు వెళ్లవచ్చని సూచించినా నాటి పాలకులు వినకుండా, అహంభావంతో ఎమర్జెన్సీ విధించారని తెలిపారు. జయప్రకాష్ నారాయణ, వాజ్‌పేయి, అద్వానీ, జార్జ్ ఫెర్నాండెజ్ వంటి జాతీయ నాయకులతో పాటు రాష్ట్రానికి చెందిన అనేక మందిని నిర్బంధించారని, బలవంతపు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారని అన్నారు. 1984 ఆగస్టులో ఎన్టీఆర్ అమెరికా వెళ్లినప్పుడు, మెజారిటీ ఎమ్మెల్యేల మద్దతు ఉన్నప్పటికీ ఆయన ప్రభుత్వాన్ని అప్రజాస్వామికంగా బర్తరఫ్ చేశారని, అయితే ఎన్టీఆర్ ప్రజాస్వామ్యవాదులతో కలిసి పోరాడి 30 రోజుల్లోనే తిరిగి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించడం ప్రజాస్వామ్య విజయమని చంద్రబాబు కొనియాడారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలో గడిచిన ఐదేళ్ల పాలన కూడా నియంతృత్వానికి నిదర్శనమని చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. "పాలన ఎలా ఉండకూడదో చెప్పడానికి ఎమర్జెన్సీ ఒక కేస్ స్టడీ అయితే, పాలకులు ఎలా ఉండకూడదో చెప్పడానికి గత ఐదేళ్ల పాలన మరో కేస్ స్టడీ" అని ఆయన వ్యాఖ్యానించారు. తాను కూడా ఆ పాలనలో బాధితుడినేనని, తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా, పదేళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేసిన తాను ఇంతటి దారుణమైన పాలనను ఎన్నడూ చూడలేదని అన్నారు. అన్యాయాలు, అక్రమాలు, అవినీతితో చెలరేగిపోయారని, ప్రశ్నించిన వారి గొంతు నొక్కేశారని ఆరోపించారు. మోసాలు, దాడులు, అక్రమ కేసులు, రౌడీయిజం, ఆస్తులు రాయించుకోవడం వంటి అనేక అరాచకాలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. కరోనా సమయంలో మాస్కులు అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను వేధించి, పిచ్చివాడిగా ముద్రవేసి ఆయన మరణానికి కారణమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశం 78 ఏళ్ల స్వాతంత్ర్య ప్రస్థానంలో ఎన్నో సవాళ్లను అధిగమించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందని చంద్రబాబు అన్నారు. మంచి చెడులను గుర్తుంచుకుని, భవిష్యత్ తరాలకు మంచిని అందించాల్సిన బాధ్యత ప్రజా జీవితంలో ఉన్న తమపై ఉందని తెలిపారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రజల కోసం పనిచేస్తూ గోరా మరణించారని డాక్టర్ సమరం చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రజలకు మంచి చెడులను తెలియజేయాలనే ఉద్దేశంతోనే ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా "సంవిధాన్ హత్యా దివస్" కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై మాట్లాడుతూ, "బీజేపీ, జనసేనలతో కలిసి ముందుకెళ్తున్నాం. విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని పునర్నిర్మాణం వైపు నడిపిస్తామని చెప్పి ఒక్క ఏడాదిలోనే సుపరిపాలన దిశగా తొలి అడుగు వేశాం" అని ముఖ్యమంత్రి తెలిపారు. మిత్రుడు పవన్ కల్యాణ్ కూడా ఎన్నో అవమానాలు ఎదుర్కొని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో ముందుకు వచ్చారని ప్రశంసించారు. తనను అభిమానించిన తెలుగు ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తానని హామీ ఇచ్చారు.

## నాకే టికెట్ ఇవ్వండి

గోపీనాథ్ సతీమణి సునీతను బరిలోకి దింపే ఆలోచనలో ఉన్నప్పటికీ, ఆమె సమ్మతం కోసం వేచి చూస్తోంది. ప్రత్యామ్నాయంగా, విష్ణువర్ధన్‌రెడ్డి పేరు కూడా పరిశీలనలో ఉంది. సర్వేల ద్వారా నియోజకవర్గ ప్రజల మనోభావాలను తెలుసుకునేందుకు బీఆర్ఎస్ కసరత్తు చేస్తోంది.

బీజేపీ కూడా ఈ ఎన్నికను తేలిగ్గా తీసుకోవడం లేదు. టీడీపీ, జనసేనతో కలిసి ఉమ్మడి అభ్యర్థిని బరిలోకి దింపాలని భావిస్తోంది. ఒక ప్రముఖ పారిశ్రామికవేత్త పేరు అభ్యర్థిగా వినిపిస్తుండడం గమనార్హం. ఈ మూడు పార్టీలు సర్వేలు నిర్వహిస్తూ, నియోజకవర్గంలో తమ అవకాశాలను అంచనా వేస్తున్నాయి.

**సర్వేలో సంచలనం...** తాజా సర్వే ఫలితాలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఏ పార్టీకి ఏకపక్ష ఆధిపత్యం లేదని స్పష్టం చేస్తున్నాయి. బీఆర్ఎస్‌కు మాగంటి గోపీనాథ్ కుటుంబంపై సానుభూతి ఉన్నప్పటికీ, గెలుపు హామీ కాదని సర్వేలు సూచిస్తున్నాయి. సునీత బరిలోకి దిగితే బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ, ఆమె నిర్ణయం ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ ఎంఐఎం కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తే, అధికార పార్టీకి విజయావకాశాలు గణనీయంగా పెరుగుతాయని సర్వేలు తెలిపాయి. ఎంఐఎం స్వతంత్రంగా పోటీ చేస్తే, ఓట్ల చీలిక బీఆర్ఎస్‌కు కలిసిరావచ్చని కొన్ని నివేదికలు అంచనా వేస్తున్నాయి.

**గెలుపును శాసించనున్న ఎంఐఎం..** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సామాజిక సమీకరణాలు, ముఖ్యంగా మైనారిటీ ఓట్లు, ఫలితాన్ని నిర్ణయించే కీలక అంశంగా మారాయి. ఎంఐఎం పోటీ చేస్తుందా లేదా ఏ పార్టీకి మద్దతు ఇస్తుందనేది ఇంకా అస్పష్టంగా ఉంది. కాంగ్రెస్, ఎంఐఎం నాయకత్వంతో చర్చలు జరుపుతూ, వారి మద్దతును రాబట్టే ప్రయత్నంలో ఉంది. ఒకవేళ ఎంఐఎం కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తే, నియోజకవర్గంలోని మైనారిటీ ఓట్లు కాంగ్రెస్‌కు అనుకూలంగా మళ్లే అవకాశం ఉంది. అదే సమయంలో, ఎంఐఎం స్వతంత్ర అభ్యర్థిని నిలబెడితే, ఓట్ల చీలిక బీఆర్ఎస్‌కు ప్రయోజనం చేకూర్చవచ్చు.

**అభ్యర్థుల ఎంపిక కీలకం..** అభ్యర్థుల ఎంపిక ఈ ఎన్నికలో నిర్ణాయక పాత్ర పోషిస్తుంది. బీఆర్ఎస్ మాగంటి కుటుంబంపై ఆధారపడుతుండగా, కాంగ్రెస్‌లో అజహరుద్దీన్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నప్పటికీ, హైకమాండ్ నిర్ణయం కోసం నాయకులు ఎదురుచూస్తున్నారు. బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా ఒక పారిశ్రామికవేత్తను బరిలోకి దింపే అవకాశం ఉంది, ఇది నియోజకవర్గంలో కొత్త డైనమిక్స్‌ను తీసుకురావచ్చు. సర్వేల ప్రకారం, స్థానిక సమస్యలపై పట్టు, అభ్యర్థి బలం, పార్టీ వ్యూహం ఫలితాన్ని నిర్ణయిస్తాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలంగాణ రాజకీయాల్లో ఒక కీలక ఘట్టంగా మారింది. బీఆర్ఎస్‌కు సిట్టింగ్ సీటును కాపాడుకోవడం, కాంగ్రెస్‌కు అధికార బలంతో సీటును గెలుచుకోవడం, బీజేపీకి మిత్రపక్షాలతో కొత్త ఒరవడి సృష్టించడం ప్రతిష్ఠాత్మకంగా మారాయి. ఎంఐఎం పాత్ర, సామాజిక సమీకరణాలు, అభ్యర్థుల ఎంపిక ఫలితాన్ని శాసిస్తాయి. అక్టోబర్‌లో ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

## పట్టణ పేదల కోసం మరిన్ని మార్పులు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో భవన నిర్మాణాల నిబంధనల్లో మరిన్ని సడలింపులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కేవలం ఒక్క రూపాయి ఫీజుతో 50 చ.మీ.విస్తీర్ణంలో నిర్మించే భవనాలకు అనుమతి ఇవ్వనున్నారు. 3 మీటర్ల ఎత్తు దాటిన భవనాలకు 1.5 మీటర్ల వెడల్పుతో బాల్కనీలు నిర్మించుకునేందుకు అనుమతి ఇస్తారు. 9 మీటర్ల వెడల్పు ఉన్న రోడ్లలో కూడా రెడ్ కేటగిరీ మినహా ఇతర పరిశ్రమలకు అనుమతి లభించింది. చిన్న చిన్నప్లాట్లలో ఉమ్మడిగా ఉండే చోట కొన్ని సడలింపులు చేశారు. 100 చ.మీటర్ల ప్లాట్ కు 2 మీ.వెడల్పు గల అంతర్గత రోడ్డు,100చ.మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న ప్లాట్లకు 3.6 మీటర్ల వెడల్పు గల అంతర్గత రోడ్డు ఉంటే సరిపోతుంది. 100 చ.మీ.లోపు ప్లాట్లకు ఆల్ రౌండ్ సెట్ బ్యాక్ లు అవసరం లేదు. 300 చ.మీ.కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మించే భవనాలకు సెల్లార్ పార్కింగ్ కు అనుమతి లభించింది. ల్యాండ్ పూలింగ్ నిబంధనలు - 2025 ను నోటిఫై చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 2015లో ల్యాండ్ పూలింగ్ స్కీంలో ఉన్న నిబంధనలే యథావిధిగా ఉంటాయని పేర్కొంది. అమరావతిలో స్మార్ట్ ఇండస్ట్రీలు నెలకొల్పేందుకు భూమి అవసరమని మంత్రి నారాయణ తెలిపారు. ప్రస్తుతం అమరావతిలో 10 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

## రైతుభరోసా డబ్బులు ఇవ్వలేదని తండ్రి నాలుక కోసేసిన కొడుకు

**మెదక్ :** రైతు భరోసా కుటుంబంలో చిచ్చు పెట్టింది. ప్రభుత్వం నుంచి వచ్చిన డబ్బులు తనకు ఇవ్వలేదని కుమారుడు దారుణానికి ఒడిగట్టాడు. తండ్రి నాలుక కోసేశాడు. ఈ దుర్ఘటన మెదక్ జిల్లా హవేలీఘనపూర్ మండలం ఔరంగాబాద్ తండాలో జరిగింది. తండాలో బానోత్ కీర్యా అనే రైతుకు రైతు భరోసా డబ్బులు పడ్డాయి. ఎకరా భూమి ఉన్నందున ప్రభుత్వం తరపున రూ.6000 అకౌంట్‌లో జమ అయ్యాయి. ఈ డబ్బుల విషయంలో కుటుంబంలో వివాదం తలెత్తింది. తనకు ఈ డబ్బులు ఇవ్వాలని చిన్న కుమారుడు సంతోష్ అడిగాడు. ఇంతలో ఆరోగ్యం బాగాలేదని రెండు వేల రూపాయలను తండ్రి ఖర్చుపెట్టేశాడు. తండ్రి 2 వేల రూపాయలు ఖర్చు పెట్టేయడంపై చిన్న కుమారుడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. తాను డబ్బులు అడిగితే ఎందుకు ఖర్చు చేశావని గొడవ పడ్డాడు. కోపంతో తండ్రిపై దాడి చేశాడు. అక్కడితో ఆగిపోకుండా తండ్రి తిరిగి సమాధానం చెబుతున్నాడని గొడ్డలితో నాలుక కోసేశాడు. స్థానికులు కీర్యాను ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం మెదక్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చిన్న కుమారుడు ఇలా తన భర్తపై దాడి చేసి నాలుక కోశాడని కీర్యా భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## గచ్చిబౌలి ఓయో రూమ్‌లో అనుమానాస్పద స్థితిలో బ్యూటీషియన్ మృతి

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఓ ఓయో హోటల్‌లో అనూష అనే యువతి అనుమానాస్పద స్థితిలో చనిపోయింది. ఆత్మహత్యగా భావించిన హోటల్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయితే అనూహ తల్లిదండ్రులు... ఆత్మహత్య కాదని.. ఆమెకు అలాంటి ఆలోచనలు లేవని.. ఖచ్చితంగా ఏదో జరిగి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. దాంతో పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనూష హైదరాబాద్‌కు చెందిన వారు. ఆమె బ్యూటీషియన్ గా పని చేస్తున్నారు. గతంలో పెళ్లి అయింది కానీ.. భర్తతో సరిపడకపోవడంతో విడిగా ఉంటోంది. తల్లిదండ్రులతోనే కలిసి ఉంటూ బ్యూటీషియన్ గా పని చేసుకుంటోంది. అయితే ఆమె 22వ తేదీన స్నేహితుల్ని కలిసేందుకు వెళు తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లింద. కానీ మళ్లీ రాలేదు. చివరికి హోటల్ లో చనిపోయిన స్థితిలో ఉందని ఫోన్ రావడంతో కుటుంబసభ్యులు షాక్ కు గురయ్యారు. సాధారణంగా ఓయో రూముల్లో ఫ్రెండ్స్ ను కలిసేందుకు వెళ్లరు. ఎవరో నమ్మకమైన మిత్రుడు లేదా మిత్రురాలు వచ్చి కలుస్తామంటేనే ఆమె ఓయో రూమ్ కు వెళ్లి ఉంటుందని భావిస్తున్నారు. ఆ రూమ్ కు ఎవరు వచ్చారు.. ఎవరు వెళ్లారు అన్నదానిపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. సీసీ టీవీఫుటేజీ ఇతర వివరాలు సేకరిస్తున్నారు. వివాహ జీవితంలో ఏర్పడిన ఇబ్బందుదల కారణంగా మానసికంగా కుంగిపోయి ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని కూడా భావిస్తున్నారు. పూర్తిగా ఆత్మహత్య తరహాలోనే మరణం ఉండటంతో .. పోలీసులు ఆ దిశగా కూడా ద ర్యాప్తు చేస్తున్నారు. అనూష ఆన్ లైన్ ద్వారా సేవలు అందిస్తారు.

## మైండ్ బ్లాంక్ లింగ నిర్ధారణ పరీక్షలు చేసే యంత్రాన్ని స్వాధీనం

**ఖమ్మం :** ఖమ్మం నగరంలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసే యంత్రాన్ని స్వాధీనం చేసుకుని నిందితుణ్ని పోలీసులకు అప్పగించారు. విశ్వసనీయ సమాచారం మేరకు.. ఖమ్మం నగరంలో పంపింగ్ వెల్ రోడ్డులోని పరీక్షలు చేసే యంత్రంతో నిందితుడు ఎలక్ట్రిషియన్ అన్నవరపు అంజిరెడ్డి పట్టుబడ్డాడు. ఆయన ఇంటిపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు దాడులు నిర్వహించారు. డీఎంహెచ్ఓ కళావతిబాయి, డిప్యూటీ డీఎంహెచ్ సైదులు, టాస్క్‌ఫోర్స్ బృందంతో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించారు. నిందితుడి ఇంట్లో పోర్టబుల్ అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రం లభించింది. దీంతోపాటు ల్యాప్‌టాప్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుణ్ని త్రీ టౌన్ పోలీసులకు అప్పగించారు. పీసీపీఎన్డీటీ చట్టాన్ని అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ హెచ్చరించారు. నేరస్థులకు ఐదు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని చెప్పారు. గతంలోనూ ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న వారిని నిఘా పెట్టి పట్టుకున్నారు. అయినా ఈ దారుణాలు ఆగడం లేదు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా, మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## పార్టీ విధి విధానాలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్లండి

**తుగ్గలి:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విధి విధాలనాలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్లాలని వైసీపీ అధినేత మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్ కు, మాజీ జెడ్పిటిసి రాష్ట్ర వైసీపీ ఎస్టీ విభాగపు జోనల్ అధ్యక్షులు నారాయణ నాయక్ లకు సూచించారు. వైసీపీ అధినేత మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిను తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో జిట్టా నగేష్ యాదవ్,నారాయణ నాయక్ లు కలిశారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జిట్టా నగేష్ యాదవ్ ను నారాయణ నాయక్ లను ఆప్యాయంగా పలుకరించారు. నియోజకవర్గములో రాజకీయ పరిస్థితులు,ఇటీవల నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి ఆరా తీశారు. మన పార్టీ విధి విధానాలను నియోజకవర్గముతో పాటు జిల్లా,రాష్ట్ర వ్యాప్తంగా తీసుకెళ్లాలని అధినేత జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారు.

అలాగే అధికార పార్టీ చేస్తున్న దురాఘతాలను కూడా ఎప్పటికప్పుడు ఎండగుడుతూ ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. పార్టీ క్యాడర్ కి ఎప్పటికప్పుడు ధైర్యాన్నిస్తూ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జగన్ మోహన్ రెడ్డి తో భేటి అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో పార్టీ కార్యక్రమాలు భవిష్యత్లో మరింత చురుగ్గా సాగుతాయన్నారు. జగన్ మోహన్ రెడ్డి పర్యటనలను,అలాగే వైసీపీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రభుత్వం అడ్డుకోవాలని చూస్తోందని వీటిని ఏమాత్రం లెక్క చేసే పరిస్థితి ఉండదన్నారు. తాము ప్రజల కోసం పని చేస్తున్నామని ప్రజలకు నష్టం కల్గించే పనులు చేస్తే పోరాటం తప్పదన్నారు. కార్యకర్తలకు చిన్న ఇబ్బంది కలిగిన అధినేత జగన్ వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి నేరుగా స్పందిస్తున్నారన్నారు. భవిష్యత్ లో తమ పార్టీ కార్యక్రమాలు మరింత విస్తృతంగా ఉంటాయని వారు స్పష్టం చేశారు.

## కేజీవి లో డార్మెటరీ గదులకు శంకుస్థాపన చేసిన మంత్రి వివేక్

**మంచిర్యాల** బుధవారం నాడు మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం× లో ×రూ. 82 లక్షల నిధులతో నిర్మించనున్న అదనపు డార్మెటరీ గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన× కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి ×డా. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శిక్షా రంగ అభివృద్ధిలో బాలికలకు మరింత అనుకూల వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమాజంలో బాలికల విద్యాభివృద్ధి ద్వారానే సమానత్వం సాధ్యమవుతుందన్న దృక్పథంతో ఈ ప్రాజెక్టును తీసుకొచ్చామని మంత్రి పేర్కొన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ శ్రీ కుమార్ దీపక్, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థినులు, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# మురికినీటి చట్నీ..! కరీంనగర్ గాయత్రి టిఫిన్ సెంటర్‌లో కలకలం..!!

- ప్రజా ఆరోగ్యం పై అధికారుల అలసత్వం ఎందుకో..?

-తక్షణమే సంబంధిత శాఖ అధికారులు స్పందించి, బాధ్యుతలపై చర్యలు తీసుకోవాలి

- ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు : గజ్జెల లక్ష్మణ్






గంగాధర/బోయినపల్లి,(ప్రశ్న న్యూస్) కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా సమీపంలో నిత్యం రద్దీగా ఉండే గాయత్రి టిఫిన్ సెంటర్‌లో తీవ్ర నిర్లక్ష్య ఘటన వెలుగులోకి వచ్చింది. వినియోగదారులకు అందించే చట్నీని మురికినీటి తో తయారు చేస్తున్నట్టు స్థానికులు వీడియోలో గుర్తించడంతో ఇది సంచలనంగా మారింది. ప్రజల ఆరోగ్యాన్ని ఖాతరు చేయకుండా ఈ విధంగా మురికినీటి తో భోజన పదార్థాలు తయారు చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇటీవలి కాలంలో కరీంనగర్ పట్టణంలో పలు పేరొందిన రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు ఆహార భద్రతను అలసత్వంగా తీసుకుంటూ ఇటువంటి ఘటనలకు పాల్పడటం ప్రజల్లో భయం కలిగిస్తోంది. "ఒక్కసారి తప్పు జరిగిందని కన్నీరు కారుస్తారు, కానీ చర్యలు మాత్రం ఎప్పటికీ కనబడవు," అని ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గజ్జెల లక్ష్మణ్ తీవ్రంగా విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోందని, "ఎన్ని ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించరు. ఈ నిర్లక్ష్యంతోనే ఇలా జరుగుతోంది," అని పేర్కొన్నారు. గజ్జెల లక్ష్మణ్ అధికారులపై తీవ్రంగా మండిపడుతూ, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లపై క్షేత్రస్థాయిలో తనిఖీలు జరిపి, నిబంధనలు పాటించని యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## శ్రీకాళహస్తిలో బిసి బాలుర వసతి గృహం కు ఎమ్మెల్యే



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తి బిసి బాలుర వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ వల్ల ఆస్వస్థతకు గురైన విద్యార్థులను అడిగి తెలుసుకొని ఎమ్మెల్యే పరామర్శించడం జరిగింది. అనంతరం అధికారులతో కలిసి బాలుర వసతి గృహానికి వెళ్లి పరిశీలించడం జరిగింది. ఈ ఘటనకు కారకులైన వార్డెన్ వంట సిబ్బందిని సస్పెండ్ చేశారు.

## మామిడి ధర పతనానికి గత వైసిపి ప్రభుత్వం



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)మామిడి ధర పతనానికి గత వైసిపి ప్రభుత్వం అనుసరించిన విధానాలే కారణం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జయచంద్ర నాయుడు ఏపీలోని మామిడి రైతాంగం గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గత వైసిపి ప్రభుత్వం అమలు చేసిన విధానాలతో ఫ్యాక్టరీలు నష్టపోయాయి కొన్నిచోట్ల నిర్వహణ భారంతో ఫ్యాక్టరీలు మూసివేయాల్సిన దుస్థితి ఏర్పడింది దీంతో ఈ ఏడాది రైతులకు న్యాయమైన ధర ఇవ్వలేని పరిస్థితి నెలకొంది ఈ పరిణామాల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంది. రైతులకు ఆదుకునే ప్రయత్నాలు మొదలు పెట్టింది ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కిలో తోతాపూరి మామిడి కి 12 రూపాయలు గిట్టుబాటు ధర కల్పిస్తూ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ప్రకటన చేశారు అందులో ఎనిమిది రూపాయలు జ్యూస్ ఫ్యాక్టరీలు చెల్లించే విధంగా నాలుగు రూపాయలకు ప్రభుత్వం చెల్లించే విధంగా తెలిపారు ప్రభుత్వం నాలుగు రూపాయలు భరించేందుకు ముందుకు వచ్చిన జ్యూస్ ఫ్యాక్టరీలు మాత్రం ప్రభుత్వం ప్రకటించిన ఎనిమిది రూపాయలు ఇచ్చేందుకు వెనుకడుగు వేస్తున్నాయి గత ప్రభుత్వ నిర్వాకంతో తీవ్రంగా నష్టపోయామని ఫ్యాక్టరీ యాజమాన్యం అంటోంది దీంతో చాలాచోట్ల ఎనిమిది రూపాయలు ఇచ్చేందుకు ఫ్యాక్టరీలు ముందుకు రావడం లేదు అయితే ప్రభుత్వం మాత్రం రైతులను ఆదుకునే ఫ్యాక్టరీ యజమాలను ఒప్పించే ప్రయత్నం చేస్తున్నారు అందులో భాగంగా ఇప్పటికే ఇతర రాష్ట్రాల నుంచి మామిడి ఏపీ ఫ్యాక్టరీలకు తరలించేందుకు నిషేధం విధించారు అలాగే పలుసార్లు మామిడి గుజ్జు పరిశ్రమతో జిల్లా కలెక్టర్లు సంప్రదింపులు జరుపుతున్నారు.తద్వారా రైతులు నష్టపోకుండా ఆదుకునే ప్రయత్నాలు చేస్తున్నారు ఇప్పటికే చాలా చోట్ల రైతులు ఫ్యాక్టరీలకు మామిడి తరలించారు అందులో నాణ్యమైన మామిడి ప్రభుత్వం చెప్పిన రేటు ఇచ్చేందుకు కొన్ని ఫ్యాక్టరీలు ముందుకు కూడా వస్తున్నాయి ఇంకా మామిడి సీజన్ ఉండడంతో రైతులకు ఊరట కల్పించే ప్రయత్నం ప్రభుత్వం కొనసాగిస్తోంది ఇందులో భాగంగా ఫ్యాక్టరీలలో ప్రభుత్వ సిబ్బందితో కమిటీలు కూడా వేశారు మామిడి లోడ్లకు టోకెన్లు సిస్టం అమలు చేస్తున్నారని తొట్టంబేడు మండలం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వాడపల్లి జయచంద్ర నాయుడు తెలిపారు.

## స్థానిక ఎన్నికలపై హైకోర్టు తీర్పు

-బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ హర్షం



వేములవాడ,(ప్రశ్న న్యూస్) 2025,సెప్టెంబర్ 30 లోపున స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన తీర్పుపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 18 నెలలుగా ఎన్నికలు జరగకపోవడంతో గ్రామీణ అభివృద్ధి కుంటుపడిందని, పాలకవర్గాలు లేక మౌళిక వసతుల కొరత నెలకొన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉందని, దీనిపై సీఎం అఖిలపక్షాన్ని డిల్లీకి తీసుకెళ్లి ప్రధానిని కలిసి ఆమోదం తీసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. గడువులోపే ఎన్నికలు జరపాలని కోరుతూ, లేదంటే బీసీల హక్కుల కోసం మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు."ఇది పార్టీ విషయంలో కాదు – చట్టపరంగా జరిగే న్యాయ పోరాటం" అని పొలాస నరేందర్ స్పష్టంచేశారు.

# భక్తి మార్గంలో విద్యాదానం గిరి ప్రదక్షిణ స్ఫూర్తి దాయకం

## సురేష్ ఆత్మరామ్ మహారాజ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్, పలకల పంపిణీ

గంగాధర,(ప్రశ్న న్యూస్) చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర మండలం,మల్లాపూర్ గ్రామంలో విద్యార్థులకు నోట్ బుక్స్, పలకలు పంపిణీ చేశారు. కొండగట్టు గిరిప్రదక్షిణ వ్యవస్థాపకులు, చిలుకూరు బాలాజీ శివాలయం ప్రధాన అర్చకులు సురేష్ ఆత్మరామ్ మహారాజ్ సూచన మేరకు, 29వ గిరి ప్రదక్షిణ సందర్భంగా ప్రతీ భక్తుడు ఒక నోట్ బుక్ తీసుకురావాలని పిలుపునిచ్చారు.భక్తులు తీసుకువచ్చిన నోట్ బుక్స్‌ను స్వామి వివేకానంద విద్యా పరిషత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పత్తిపాక నవీన్, ఇతర దాతల సహాయంతో రైటింగ్ స్కిల్స్ బుక్స్‌తో పాటు, అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు పలకలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల శంకరయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, రాజేశం, ఉపాధ్యాయులు,



అంగన్వాడీ టీచర్లు ఆదిపెల్లి రమ, కోల కవిత, ఆయా శైలజ, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు మంజుల, స్వామి వివేకానంద



విద్యా పరిషత్ ట్రస్ట్ సభ్యులు తూడి కళ్యాణ్, అబ్బిడి శ్రీనివాస్, భీమ సురేష్, సంఘాని జయాకర్, కాసం హరీష్, కోల సతీష్, గంగాధర శ్రీనివాస్, కోల అజయ్, దూస రఘు, గ్రామ ప్రజలు

## ద్విచక్ర వాహనాలపై ప్రెస్, పోలీస్ స్టిక్కర్ ల తొలగింపు




శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాలతో శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహ మూర్తి పర్యవేక్షణలో టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో అనధికారికంగా ప్రెస్, పోలీసు స్టిక్కర్ వేసుకున్న వాహనదారుల పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగినది. జిల్లా వ్యాప్తంగా అనధికారికంగా కార్లు, ద్విచక్ర వాహనాలపై ప్రెస్, పోలీస్ స్టిక్కర్ వేసుకుంటే అలాంటి వారి పై చర్యలు తీసుకొనబడతాయి అనధికారికంగా ప్రెస్, పోలీసు స్టిక్కర్లు వేసుకున్న ప్రెస్ మూడు వాహనాలు, పోలీసు రెండు మంది వాహనదారులకు మొదటి తప్పు గా పరిగణలోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగినది తిరుపతి జిల్లాలో కొందరు జర్నలిస్టులు, పోలీసులు కాకున్నా తమ వాహనాలపై ప్రెస్ పోలీస్ అని స్టిక్కర్లు అతికించుకుని తిరుగుతున్నట్లు సమాచారం రావడం జరిగినది ప్రెస్ పోలీస్ విధులతో సంబంధం లేనివారు వాహనాలపై స్టిక్కర్లను అతికించుకోవడం చట్టపరపరంగా నేరం ఇక నుండి ఎవరైన ప్రెస్ పోలీసు స్టిక్కర్స్ గుర్తింపు కార్డులు లేకుండా వేసుకుని తిరిగే అలాంటి వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయి పోలీసు వారు నిబంధనలు ఎవరు ఉల్లంఘించిన వారి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో డిఎస్పి నరసింహ మూర్తి ట్రాఫిక్ ఎస్.ఐ. గోవిందు మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు నిధులు జమ అన్నదాతకు భరోసా

ఆకలి తీర్చే అన్నదాతలకు, ఆర్థిక ధైర్యం ఇచ్చే

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి,రైతాంగానికి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో 9 వేల కోట్ల నగదు బదిలీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే అరుదైన రికార్డు అని ఎలాంటి పరిమితులు లేకుండా సాగులో ఉన్న ప్రతి ఎకరానికీ పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ తెలుపుతూ ఈ గొప్ప విజయాన్ని ప్రజల ప్రభుత్వం,కేబినెట్ సభ్యుల సారథ్యంలో ఇందిరమ్మ రాజ్యం ఆత్మతో తీసుకున్న సామూహిక నిర్ణయ ఫలితంగా పొందగలిగామని చెప్తూ రైతులు,మహిళలు, తెలంగాణ అమరులు, విద్యార్థులు, యువతీ యువకులు వీళ్లే కాంగ్రెస్ ప్రభుత్వానికి అగ్ర ప్రాధాన్యతలని స్పష్టం చేస్తూ వ్యవసాయ రంగంలో నిజమైన మార్పు తీసుకొచ్చే పథకాలు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వాలే చేపట్టాయని,మరే ఇతర పార్టీలు ఈ స్థాయిలో రైతులను ఆదరించలేదని తెలుపుతూ రైతుల పట్ల ప్రేమతో,నిబద్ధతతో వ్యవహరించిన ఏకైక పార్టీ కాంగ్రెసేనని పేర్కొన్నారు.కేవలం తొమ్మిది రోజుల్లో 9,000 కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసిన ప్రభుత్వం భారత చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వమేనని,ఇది స్వర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టమని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ తెలియజేసారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత రెడ్డి

స్ఫూర్తి కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవ

అవగాహన కల్పించిన ఎక్సైజ్ శాఖ పోలీసులు




మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఒకసారి మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం చిన్న భిన్నం అవుతుందని మేడ్చల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు రాఘవేశ్వర్ రావు, వెంకట్ రెడ్డిలు అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.నవనీత రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల సరఫరా పెరుగుతుందని మత్తు పదార్థాలకు యువత ఆకర్షితులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తుపదార్థాలను సేవించిన వారితో సహవాసం చేసిన కఠిన శిక్షలు ఉంటాయని వివరించారు. యువత మత్తు పదార్థాల వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని చెడువారితో స్నేహం చేయకూడదని హితవుపాలికారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజ్, మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు భరోసాతో గరీబ్ పేటలో పండుగ వాతావరణం

నేతల చిత్రపటాలకు పాలభిషేకం



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల నగదు బదిలీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే అరుదైన రికార్డు అని గరీబ్ పేట కాంగ్రెస్ నాయకులు అన్నారు. సుజాతనగర్ మండలం గరీబ్ పేట గ్రామంలో రైతు సంబరాల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, ఎంపి ఆర్ఆర్ఆర్, డీసీసీ పొదెం వీరయ్య, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు చితపటాలకు రైతుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎలాంటి పరిమితులు లేకుండా సాగులో ఉన్న ప్రతి ఎకరానికీ పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించినట్లుగానే 9 రోజుల్లో రెతుభరోసా నగదు బదిలీ పూర్తిచేశారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా రైతు సంక్షేమం విషయంలో రాజీ పడకుండా పెట్టుబడి సాయం అందించారంటూ సీఎం రేవంత్‌కి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం కొనుగోలు చేయలేని పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయిస్తోందని తెలిపారు. రైతు భరోసాను ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అమలు చేస్తోందని చెప్పారు. అందులో భాగంగా ఈ సీజన్ మొదలు కాగానే ఎకరాకు గతంలో రూ. 10 వేలుంటే కాంగ్రెస్ ప్రభుత్వం రెండువేలు జోడించి.. రూ. 12 వేలు రైతు భరోసా ఇవ్వడం జరుగుతోందని అన్నారు. వ్యవసాయం యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతోందన్నారు. ఇంత తక్కువ కాలంలో రైతు భరోసాను పూర్తిగా వేయడం రాష్ట్ర చరిత్రలోనే ఇదే తొలిసారని అన్నారు. గరీబ్ పేట కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షతన రెడ్డెబోయిన వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కరీంపాషా, సుజాతనగర్ మండల ఓబీసీ అధ్యక్షులు కసనబోయిన లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ కసనబోయిన భద్రం, వార్డు సభ్యులు భీమన్న బోయిన పెద్ద వెంకన్న, బోడ రవికుమార్, బైకాని ఉపేందర్, వస్యనాయక్, మాజీ సర్పంచ్, కసన బోయిన శ్రీను, సిలివెరి పుల్లయ్య, మార్తి వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కసనబోయిన రామ్మూర్తి, నున్న నాగేష్, యార శ్రీను, కళ్యాణ్, వెంకటేష్, అశోక్ పెద్దిరాజు, శ్రీను, శ్యామ్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు,

## "అంజలిని చంపడం కరక్టే "

**నల్గొండ** హైదరాబాద్ శివారులోని జీడిమెట్లలో ఓ ప్రేమ జంట కలిసి తల్లిని దారుణంగా చంపిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. హత్యలో పాల్గొన్న ప్రేమికుడు "శివ" అనే వ్యక్తి స్వస్థలం నల్లగొండ జిల్లా పరిధిలోని కట్టంగూరు మండలానికి చెందిన వ్యక్తి డిజె శివ అని పిలుస్తారట. అయితే.. నిందితుడు శివ తల్లి సంతోషి మాత్రం సంచలన వ్యాఖ్యలు చేసింది. అమ్మాయి తల్లి అంజలిని చంపడం కరెక్టేనంటూ ఆమె మాట్లాడిన ఆడ్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది..

## ఆసుపత్రి చెట్లకిందకు వృద్ధురాలిని తరలించిన సిబ్బంది

**నిజామాబాద్** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అమానవీయ ఘటన చోటు చేసుకుంది. కాలు ఇన్ఫెక్షన్ తో చేరిన వృద్ధురాలిని ఆసుపత్రి చెట్లకింద కు సిబ్బంది తరలించారు. మంగళవారం మధ్యాహ్నం నుంచి వృద్ధురాలు అక్కడే ఉండిపోయింది. రోగి పెరికిట్ గ్రామం ఆర్మూర్ మండలానికి చెందినటువంటి బుజ్జమ్మ (80). అస్వస్థతకు గురైన బుచ్చమ్మ ను ముందుగా ఆసుపత్రికి 108 అంబులెన్స్ సిబ్బంది తరలించాను. అటెండర్స్, సిబ్బంది అందుబాటులో లేరనే సాకుతో పేషెంట్ బయటకు గెంటివేసారు. విషయం తెలుసుకున్న న్యూ డెమోక్రసీ నేతలు అధికారులను నిలదీసి వాగ్వాదానికి దిగారు.

## మెడికల్ ఏజెన్సీ గోదాంలో అగ్ని ప్రమాదం

**నల్లగొండ** నల్లగొండ పట్టణంలోని ప్రకాశం బజార్ లో ఉన్న సాయిరాం మెడికల్ ఏజెన్సీ లో అగ్ని ప్రమాదం జరిగింది. రెండో అంతస్తులోని గోదాంలో మంటలు భారీగా ఎగసిపడ్డాయి. పక్కనే యూనియన్ బ్యాంక్, సంఘమిత్ర బ్యాంక్, నోబుల్ హాస్పిటల్ భవనాలు, నివాస గృహాలు వున్నాయి. దాంతో చుట్టుపక్కల ప్రజలు, దుకాణదారులు భయాందోళనలో వుండిపోయారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో ట్రాఫిక్ జాం అయింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తోనే అగ్ని ప్రమాదం జరిగి ఉండొచ్చని అనుమానం. రెండు ఫైర్ ఇంజన్లతో అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆరరక్పారు. చాలాసేపు వరకు మంటలు అదుపులోకి రాలేదు. మెడికల్ షాప్ గోదాంలో రెండు కోట్ల విలువైన మెడిసిన్స్ ఉన్నట్లు అంచనా..

## సోమశిలలో మంత్రి జూపల్లి పర్యటన

**నాగర్ కర్నూలు** నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ కృష్ణానది తీరా ప్రాంతం టూరిజం అభివృద్ధితో యువతీయువకులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.... కొల్లాపూర్ మండలం సోమశిల, అమరగిరి గ్రామాలలో మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించారు. పుష్కర ఘాట్లు, కృష్ణానది, అమరగిరి ఐ ల్యాండ్ లో టూరిజం నిర్మిస్తున్న 18 నూతన కటేజీల స్థల పరిశీలన టూరిజం అధికారులతో కలిసి చూశారు. పర్యాటక ప్రదేశాల అభివృద్ధి పై మంత్రి జూపల్లి కృష్ణారావు అరా తీశారు. టూరిజం హబ్ గా కృష్ణానది తీరా ప్రాంతాలైన మల్లేశ్వరం, సోమశిల, అమరగిరి గ్రామాలను తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. కొల్లాపూర్ లో మదవస్వామి ఆలయం, రాజా ప్యాలెస్, జటప్రోలు పురాతనమైన ఆలయాలను అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. పర్యాటక ప్రదేశాలు అభివృద్ధి కావటంతో ఈ ప్రాంత యువతీయువకులకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని, సోమశిలలో 100 కుటుంబాలు ఉపాధి పొందుతున్నారని ఆయన అన్నారు. నల్లమల్లలోని అచ్చంపేట, అమ్రాబాద్, కొల్లాపూర్ ప్రాంతాలలో ఫారెస్ట్ ఎకో పార్క్ లను నిర్మించి పర్యాటకులకు కనువిందు చేసే విదంగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలం, రుద్రవరం గ్రామానికి చెందిన కూతురు బక్కయ్య కుమారుడు కూతురు రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా బుధవారం బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు బుధవారం పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి, మనో ధైర్యాన్నిచ్చారు. వారి వెంట సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, నాయకులు మ్యాకల రవి, ఆర్ సి రావు, బూర బాబు, రామతీర్థపు రాజు, హరికృష్ణ ఉరడి రాజిరెడ్డి, కట్ట తిరుపతి, అలువల పరశురామ్, కట్ట ఎల్లయ్య, వంకాయల రాజశేఖర్, బెజుగాం మహేష్, పచిమట్ల శ్రీనివాస్, పార్వతి అంజి, కుశ మల్లయ్య, పార్వతి అంజయ్య, సునీల్, చిట్యాలి అశోక్ , మాధురి రాజు, కట్ట ప్రవీణ్, పార్వతి కనకయ్య, ఎందరపు అజయ్, సంతపురీ మహేందర్ రెడ్డి, వంకాయల గట్టయ్య, తదితరులు ఉన్నారు.

## రాజన్న ఆలయంలో ఆకస్మిక తనిఖీలు

**-సేవల నాణ్యతపై ఇంచార్జి ఈఓ : రాధాబాయి కఠిన వైఖరి**



వేములవాడ,(ప్రశ్న న్యూస్)వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం ఇంచార్జి ఈఓ రాధాబాయి బుధవారం రాజన్న ఆలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో శానిటేషన్ పరిస్థితులు, సెంట్రల్ గోదాం లో నిల్వ ఉండే సరుకులు, భక్తులకు పంపిణీ చేసే పులిహోర ప్రసాద తయారీ కేంద్రాన్ని ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,"భక్తులకు మెరుగైన సేవలు అందించడంలో ఎలాంటి లోపం ఉండకూడదు. ప్రతి విభాగంలో పారదర్శకత, శుద్ధి ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి. భక్తుల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా అన్ని విభాగాలు పనిచేయాలి," అని తెలిపారు. ఈ తనిఖీల్లో పర్యవేక్షకుడు జి. శ్రీనివాస్, ఎస్పీఎఫ్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రసాద తయారీ విభాగంలో శుభ్రత, నాణ్యత పట్ల అధికారుల్ని ఆమె ప్రత్యేకంగా హితవు పలికినట్లు తెలిసింది. ఆలయ కార్యకలాపాలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని, అవసరమైతే మరిన్ని మార్పులు కూడా చేపడతామని ఇంచార్జి ఈఓ రాధాభాయి పేర్కొన్నారు.

## విలేకరి శ్రీకాంత్ రెడ్డిపై దాడిని ఖండించిన మంత్రి సీతక్క



ములుగు (ప్రశ్న న్యూస్) ములుగు జిల్లా తాడ్వాయి మండల విలేకరి శ్రీకాంత్ రెడ్డిపై జరిగిన దాడిని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు స్థానం లేదని ఆమె స్పష్టం చేశారు. ఘటన గురించి సమాచారం అందిన వెంటనే జిల్లా పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి, పూర్తి స్థాయిలో విచారణ జరిపి దాడికి గల కారణాలను గుర్తించి బాధ్యులను శిక్షించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతని, విలేకరుల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. బాధిత విలేకరికి అన్ని విధాలుగా సహాయం అందించాలని జిల్లా యంత్రాంగాన్ని మంత్రి సీతక్క ఆదేశించారు.

## నాతనడకన కొనసాగుతున్న ఏకన్నా గూడెం వద్ద కుంగిన బ్రిడ్జి పనులు

**-ఆర్టిసి రవాణా ఆగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు**





నూగురు వెంకటాపురం (ప్రశ్న న్యూస్) ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని ఏకన్నా గూడెం వద్ద తీవ్ర ఇబ్బందులు చిన్న వర్షం వస్తేనే ఆర్టిసి బస్సులు తిరగడం లేదు పెద్ద వర్షం వస్తే ప్రయాణికుల పరిస్థి ఏంటి ఇట్లా ఐతే గమ్యం చేరేడెన్నడు వందల సంఖ్యలో ఇసుక లారీలు తిరగడంతో ఉన్న కాస్త రోడ్డుకూడ బురదతో దిగబడుతున్న వైనం గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ సతమత మవుతున్న ప్రయాణికులు ప్రైవేటు ఆటోల బాదుడు ఎక్కడ ఎక్కినా వంద నుండి రెండు వందల రూపాయలు డిమాండ్ అత్యవసర సమయంలో ప్రాణాలు పోవడం తప్ప మరోదారి కనిపించని పరిస్థితి దాపూరించయని ప్రజలు అగ్రం వ్యక్తం చేస్తున్నారు బ్రిడ్జి కుంగి సుమారు అరునెలలు గడుస్తున్న నేటికీ పూర్తి కానీ పరిస్థితి అధికారుల అలసత్వం కాళ్ళక కట్టినట్లు కనిపిస్తుంది. అధికారులు మొద్దనిద్ర విడి సాధ్యమైనంత త్వరగా బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి అందుబాటులో కి తీసుకు రావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## పాత్రికేయుడు శ్రీకాంత్ రెడ్డి పై దాడి బాధాకరం



ములుగు (ప్రశ్న న్యూస్) పాత్రికేయులపై మాకు అపార గౌరవం ఉంది శ్రీకాంత్ రెడ్డి పై దాడికి కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదు గ్రామంలో ఉన్న వారి యొక్క వ్యక్తిగత గొడవలే దాడికి కారణం ఏది ఏమైనా పాత్రికేయుడిపై దాడి చేయడం అమానుషం అధికారులు వెంటనే త్వరితగతిన విచారణ జరపాలి అధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలి నిజ, నిజాలు నిగ్గు తేల్చాలి. తప్పు ఎవరు చేసిన ఉపేక్షించేది లేదు తప్పు ఎవరిది అయిన చట్టరీత్య తగు చర్యలు తీసుకోవాలి కాంగ్రెస్ పార్టీ ఎవరికి వత్తాసు పలకదు, తప్పు ఎవరు చేసిన వారికి తగు శిక్ష తప్పదు అధికారులు కూడా పార్టీలకతీతంగా విచారణ జరపాలి అని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకు అన్నారు

## వైద్య సిబ్బందికి సమీక్ష సమావేశం



ఎల్లారెడ్డిపేట( ప్రశ్న న్యూస్) ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య సిబ్బందికి బొప్పాపూర్ ఆరోగ్య ఉపకేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత వైద్య సిబ్బందికి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి కేంద్ర ఆరోగ్య పథకాలపై దిశ నిర్దేశం చేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంపత్ కుమార్ డి ఐ ఓ, డాక్టర్ సరియా అంజు, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సిహెచ్ఓ బాలచంద్రం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు

**: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ఎరువుల సరఫరా పై కంపెనీ డీలర్లతో సమీక్షించిన కలెక్టర్**



సిరిసిల్ల( ప్రశ్న న్యూస్) రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝక అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఎరువుల సరఫరా పై కంపెనీ ప్రతినిధులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో అవసరమైన మేర స్టోరేజి అందుబాటులో ఉందని, రైతులకు అవసరమైన మేర ఎరువులను స్టోర్ చేయాలని అన్నారు. ప్రైవేట్ డీలర్లకు ఖరీఫ్ సీజన్ లో ఎంత ఎరువుల అలాట్మెంట్ ఉంది, రైతులకు ఏ మేర విక్రయం చేశారు, ప్రస్తుతం ఎంత అందుబాటులో ఉంది వంటి వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ప్రతి డీలర్ నిబంధనల ప్రకారం ఆన్ లైన్ ఈపాస్ యంత్రాల ద్వారా మాత్రమే ఎరువుల విక్రయం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బల్క్ స్టాక్ పెట్టుకొని కృత్రిమ కోరత సృష్టించడం వంటి పనులకు ఆస్కారం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎరువుల షాపులకు ఎంత స్టాక్ ఏ సమయంలో సరఫరా చేస్తున్నారు, ప్రతి షాప్ వద్ద ప్రస్తుతం ఎంత స్టాక్ ఉంది వివరాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జలి బేగం, వివిధ ఎరువుల కంపెనీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఎల్ ఎం లో తెలంగాణ స్టేట్ 227 ర్యాంక్ సాధించిన ఆమెటి రమేష్



కోరుట్ల (ప్రశ్న న్యూస్)జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ కథలా పూర్ మండల కేంద్రానికి చెందిన ఆమెటి రమేష్ వ్యాపార పరంగా కోరుట్ల పట్టణంలో ఉంటూనే గతంలో మూడు సంవత్సరాల ఎల్ ఎల్ బి కోర్సులో 568 ర్యాంక్ సాధించిఇటు వ్యాపార రంగంలో గొప్ప విజయాలు సాధిస్తూ, అటు విద్యా రంగంలోనూ అపూర్వమైన ప్రతిభను చాటుతూ ఇప్పుడు పీజీ లా సెట్ (ఎల్ఎల్ఎం) అర్హత పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 227వ ర్యాంకు సాధించాడు. ఇంతకు ముందు కూడా రాష్ట్రస్థాయిలో 568వ ర్యాంకు తో ఎల్ఎల్బి పూర్తి చేయడం ఘనతగా నిలిచింది. ఇవన్నీ గమనిస్తే, చదువూ చాతుర్యమూ చొరవూ ఒకే చోట కలిసి ఉన్న వ్యక్తిత్వం ఆమెటి రమేష్ ను ఈ సందర్భంగా ఆయనను బంధువులు స్నేహితులు నగర ప్రముఖులు అభినందించారు.

## కల్వకోట లో ఉమ్మడి మేడిపల్లి మండల అర్చకుల సమావేశం



కోరుట్ల (ప్రశ్న న్యూస్) ధూప దీపా నైవేద్య అర్చక సమావేశం మేడిపల్లి మండల కల్వకోటలోని

## విద్యార్థుల సమస్యల పరిష్కార దిశగా ఏ.ఐ.ఎస్.బీ. పోరాటం

- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలి
- ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు : అతికం రాజశేఖర్ గౌడ్
- ఘనంగా ఏ.ఐ.ఎస్.బీ 75వ ఆవిర్భావ వార్షికోత్సవ వేడుకలు



గంగాధర/బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) విద్యార్థి హక్కుల కోసం నిరంతరంగా పోరాటం చేస్తున్న ప్రముఖ విద్యార్థి సంఘం ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ (ఏఐఎస్బి) 75వ ఆవిర్భావ దినోత్సవాన్ని



కరీంనగర్ జిల్లా కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ జెండా ఆవిష్కరించారు. అనంతరం వావిలాలపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్ లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ "విద్యార్థుల సమస్యల పరిష్కారమే మా ఏకైక లక్ష్యం. 1951 జూన్ 25న ఏఐఎస్బి స్థాపితమైనప్పటి నుండి విద్యా రంగంలో సమగ్ర మార్పులు తీసుకురావడమే మా అజెండా."అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు పోరాటం ఆగదన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేస్తూ, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే ఉద్యమ శక్తిగా ఏఐఎస్బి కొనసాగుతుందని తెలిపారు. "నేతాజీ సుభాష్ చంద్రబోస్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ముందుకు సాగాలి. ఏఐఎస్బి బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి" అని రాజశేఖర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెట్టు రాకేష్, ఎడపల్లి వంశీ, తాళ్లపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రదాన మంత్రి సూర్యోదయ యొజన



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తిలో సూర్యోదయ యొజన పథకంను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తి విద్యుత్ శాఖ అధికారి డి ఈ చిన్న రెడ్డప్ప అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గృహ విద్యుత్ వినియోగంలో ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా ఇళ్లకు సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసే పిఎం సూర్య ఘర్ యోజన పథకంన్నీ కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొని వచ్చిందని, రాష్ట్రంలో దాని అభివృద్ధి పరిచేందుకు ఏపీ ప్రభుత్వం రాష్ట్రంలో అనేక చోట్ల సోలార్ రూఫ్టాప్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఇచ్చిందని, త్రీ కిలో వాట్స్ సోలార్ రూఫ్టప్ కు కేంద్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు పూర్తిగా ఉచితంగాను, బీసీలకు 78000 సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఇరవై వేల రూపాయలు సబ్సిడీ ఇస్తుందని, దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. మిగతా వారికి 78 వేల రూపాయలు సబ్సిడీ ఇస్తుందని వీటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని విద్యుత్ బిల్లుల నుంచి ఆదా పొందవలసిందిగా కోరారు. ప్రధానమంత్రి మోడీ దీంతో కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయంతో మరింత ఆర్థిక నిధులతో రాష్ట్రంలో సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానిక సులభదాయకంగా ఉంటుందని తెలియజేశారు. శ్రీ కాళహస్తి డివిజన్లో 36 మంది పీఎంసూర్య ఘర్ పథకానికి నమోదు చేసుకోగా 6 మంది లబ్ది పొందాలని, ప్రజలు ఈ.సూర్యోదయ యొజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఆసక్తి చూపించవలసిందిగా కోరారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న గూగుల్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ తోట చంద్రశేఖర్



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం తోట చంద్రశేఖర్ గూగుల్ వైస్ చైర్మన్ యూఎస్ఏ టి టి డి ఏ ఐ టీమ్ కోఆర్డినేటర్ రాహుకేత పూజలు చేసుకొని స్వామివారి అమ్మవారు దర్శనం చేసుకున్నారు గురు దక్షిణామూర్తి దగ్గర వేద పండితులు తీర్థ ప్రసాదాలు ఆశీర్వాదం చేసినారు ఎమ్మెల్యే స్వాగతం స్వామివారి చిత్రపటము తీర్థ ప్రసాదం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అందజేసినారు ఈవో దర్శనం ఏర్పాటు చేసినారు. ఆలయ అభివృద్ధి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై వారితో చర్చించడం జరిగింది.

ప్రజాప్రశ్న





# తమిళ కుబేరుడు ఎందుకు తడబడ్డాడు

టాలీవుడ్ థియేటర్లకు ఊపిరినిచ్చిన కుబేర వీక్ డేస్ లో కొంత నెమ్మదించినప్పటికీ కలెక్షన్లు స్టడీగా ఉన్నాయి. ఏపీలో పలు చోట్ల పెంచిన టికెట్ రేట్లు అలాగే అమలు చేస్తుండటంతో వసూళ్ల మీద ప్రభావం ఉందని స్పష్టమవుతోంది. నైజామ్ లో స్ట్రాంగ్ గా ఉన్న కుబేర ఇవాళో రేపో వంద కోట్ల క్లబ్బులో అడుగుపెట్టొచ్చని ఒక అంచనా. ఇక్కడ ఈ స్థాయిలో కుబేర ఆడుతుంటే తమిళనాడులో మాత్రం ఇంత స్పందన లేకపోవడం బయ్యర్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. ధనుష్ కున్న ట్రాక్ రికార్డు దృష్ట్యా ఇప్పుడు వచ్చిన టాక్ ఈజీగా రికార్డులు కొట్టాలి. కానీ అంత దూకుడు కనిపించడం లేదు. టూరిస్ట్ ఫ్యామిలీని కూడా టచ్ చేసేలా లేదు. కోలీవుడ్ కుబేరుడు ఎందుకు తడబడ్డాడనే దాని మీద రకరకాల విశ్లేషణలు జరుగుతున్నాయి. వాటిలో ప్రధానంగా చెప్పుకోవాల్సింది శేఖర్ కమ్ముల డైరెక్షన్ స్టైల్ అరవ ఆడియన్స్ కి సుపరిచితం కాకపోవడమే. ధనుష్ ఎక్స్ ట్రాడినరి పెర్ఫార్మన్స్ ఇచ్చినప్పటికే కమర్షియల్ గా స్ట్రైక్ అయ్యే అంశాలు లేకపోవడం అక్కడి మాస్ కి నచ్చలేదు. అందులోనూ ధనుష్ క్యారెక్టరైజేషన్ లో హీరోయిజం ఉండదు. నిస్సహాయతే చివరిదాకా డామినేట్ చేస్తుంది. పరిస్థితులు తనకు అనుకూలంగా మారిపోయి పనులు జరుగుతాయి తప్ప దేవా పాత్ర అసాధారణమైన తెలివి తేటలు చూపించే సందర్భాలు ప్రీ క్లైమాక్స్ ముందు నుంచి మాత్రమే వస్తాయి. ధనుష్‌తో సమానంగా నాగార్జున పాత్ర ట్రావెల్ చేయడం కనెక్టివిటీ తగ్గించడానికి మరో కారణంగా చెప్పొచ్చు. రాయన్, వడ చెన్నై, అసురన్, కర్ణన్ అంత బాగా రిసీవ్ చేసుకోవడానికి రీజన్ ఒకటే. ఎంత సీరియస్ గా కథ చెప్పినా మాస్ ఎలిమెంట్స్ మిస్ కాకుండా ఆయా దర్శకులు వాటిని హ్యాండిల్ చేసిన విధానం. శేఖర్ కమ్ములకు ఈ విద్య రాదు. నిజాయితీగా కథ చెప్పేందుకు ప్రయత్నించాడు. సహజంగానే తమిళ జనాలకు అంతగా ఎక్కలేదు. పోటీ లేకపోయినా కోలీవుడ్ కుబేర వీక్ గా ఉండటం విచిత్రం. అక్కడి డిస్ట్రిబ్యూటర్లు మాత్రం క్రమంగా పెరుగుతున్న పాజిటివ్ టాక్ మంచి ఫలితమే ఇస్తుందని ఎదురు చూస్తున్నారు.

# ఈసారైనా హిట్టు కొడతాడా

బొమ్మరిల్లుతో మనకు బాగా దగ్గరైన హీరో సిద్దార్థ్ ఆ తర్వాత నువ్వొస్తానంటే నేనొద్దంటానా లాంటి బ్లాక్ బస్టర్లు కొన్ని సాధించాడు కానీ ఆపై వచ్చిన వరస ఫ్లాపులు కెరీర్ ని దెబ్బ కొట్టాయి. ఇక్కడ వర్కౌట్ కావడం లేదని భావించి తమిళంలోనే సెటిలైపోయిన సిద్ధూ వచ్చే వారం జూలై 4 కొత్త మూవీ 3 దీఖం తో ప్రేక్షకులను పలకరించబోతున్నాడు. తమిళ సినిమానే అయినప్పటికీ తెలుగులో డబ్బింగ్ చేసి ఒకేరోజు సమాంతరంగా రిలీజ్ చేసేందుకు నిర్మాతలు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి దర్శకుడు శ్రీ గణేష్. ఓటిటిలో రాజేంద్రప్రసాద్ కు పెద్ద హిట్టుగా నిలిచిన సేనాపతి ఒరిజినల్ వర్షన్ సృష్టికర్త ఇతనే. అందుకే 3 దీఖం మీద అంచనాలున్నాయి. తెలుగులో దీనికి పెద్దగా సౌండ్ లేదు. అయినా సరే కంటెంట్ మెప్పిస్తుందనే నమ్మకంతో తన వంతుగా ప్రమోషన్లు బాగానే చేసుకుంటున్నాడు సిద్దార్థ్. ఇటీవలే టూరిస్ట్ ఫ్యామిలీ బ్లాక్ బస్టర్ అయిన నేపథ్యంలో ఇప్పుడీ 3 దీఖం కూడా అదే తరహాలో విజయం సాధిస్తుందని ట్రేడ్ అంచనా వేస్తోంది. శరత్ కుమార్, దేవయాని, యోగిబాబు తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ కుటుంబ డ్రామాకు అమ్రిత్ రాంనాథ్ సంగీతం సమకూరుస్తున్నారు. టీజర్లు, పాటలు గట్రా చూస్తుంటే కాసింత చూడొచ్చనే సినిమాలాగే కనిపిస్తోంది. అది ఎంత వరకు వర్కౌట్ అవుతుందో ఇంకో పది రోజులు వేచి చూడాలి. మహాసముద్రంతో టాలీవుడ్ రీ ఎంట్రీ ఇచ్చిన సిద్దార్థ్ కు దాని ఫలితం నిరాశపరిచింది. ఎన్నో ఆశలతో చిత్తాని తెలుగులో ప్రమోట్ చేసుకుంటే మనోళ్లు రిసీవ్ చేసుకోలేదు. కమల్ హాసన్ తో స్క్రీన్ షేర్ చేసుకున్న ఆనందం తప్ప ఇండియన్ 2 మిగిల్చింది సున్నా. మిస్ యు చిత్రం మిసరబుల్ గా ఫెయిలయ్యింది.





## కూలీకి మొదటిసారి
# నెగిటెవిటీ వచ్చింది

సూపర్ స్టార్ రజనీకాంత్, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కలయికలో రూపొందుతున్న కూలీకి ఎంత హైప్ ఉందో చెప్పనక్కర్లేదు. పూర్తి స్థాయి టీజర్ రాకముందే అంచనాలు ఎక్కడికో వెళ్లిపోయాయి. నాగార్జున, ఉపేంద్ర, అమీర్ ఖాన్ పాత్రలు ఓ రేంజ్ లో ఊరిస్తున్నాయి. అనిరుధ్ రవిచందర్ సంగీతం గురించి తెలిసిందే. ఇంత భీభత్సమైన బజ్ ఉన్న టైంలో కూలీకి మొదటిసారి నెగటివిటీ కనిపిస్తోంది. హిందీ టైటిల్ ని మజ్దూర్ గా నిర్ణయించడం ఈ ప్రతికూలతకు కారణం. ఎప్పుడో యాభై అరవై సంవత్సరాల క్రితం దిలీప్ కుమార్ లాంటి సీనియర్లు వాడుకున్న అవుట్ డేటెడ్ పేరని ఫ్యాన్స్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కూలీలో ఉన్న పవర్ ఫుల్ సౌండింగ్ మజ్దూర్ లో లేదు. అయితే దీనికి తెరవెనుక కారణాలు ఉన్నాయట. అమితాబ్ బచ్చన్ నటించిన ఎవర్ గ్రీన్ క్లాసిక్ కూలీ 1981లో వచ్చింది. దీని షూటింగ్ లోనే బిగ్ బి తీవ్రంగా గాయపడటం, దేశవ్యాప్తంగా జనాలు పూజలు ప్రార్ధనలు చేయడం అప్పట్లో సంచలనం. దానికి తగ్గట్టే సినిమా బ్లాక్ బస్టర్ అయ్యింది. టైటిల్ హక్కులు నిర్మాత తన వద్దే అట్టిపెట్టుకున్నారని ముంబై రిపోర్ట్. తర్వాత గోవిందా కూలి నెంబర్ 1, వరుణ్ ధావన్ కూలి నెంబర్ 1 వచ్చాయి కానీ వట్టి కూలీగా హిందీలో సినిమాలు రాలేదు. తెలుగులో యాక్షన్ కింగ్ అర్జున్, రియల్ స్టార్ శ్రీహరి వేర్వేరుగా చేశారు. సో కాపీ రైట్స్ సమస్య వల్లే కూలిని మజ్దూర్ గా మార్చాల్సి వచ్చిందని ఇన్ సైడ్ టాక్. రీజన్స్ ఏమైనా పాజిటివ్ హైప్ మీద ఈ మార్పు ప్రభావం చూపించేలా ఉంది. అసలే ఆగస్ట్ 14 జూనియర్ ఎన్టీఆర్ - హృతిక్ రోషన్ వార్ 2 విడుదలవుతోంది. దాన్ని తట్టుకుని ఉత్తరాది రాష్ట్రాల్లో థియేటర్లను సంపాదించడం కూలికి పెద్ద టాస్క్. అలాంటిది ఈ టైంలో టైటిల్ ఛేంజ్ చేయడం పట్ల మూవీ లవర్స్ అసంతృప్తి ఎక్స్ వేదికగా కనిపిస్తోంది. ఇదంతా ఎలా ఉన్నా తన స్టైల్ లో కనక లోకేష్ కనగరాజ్ మెప్పిస్తే మాత్రం వసూళ్ల సునామి ఖాయం. ట్రైలర్ వచ్చాక కొంత క్లారిటీ వస్తుంది. అప్పటిదాకా ఎదురు చూడాల్సిందే.

# ప్రేమలో మునిగితే అంతే.
## – త్రిష పోస్ట్ వైరల్



స్టార్ హీరోయిన్ త్రిష కెరీర్ ప్రారంభించి దాదాపు 20 ఏళ్ల కావొస్తున్నా ఆమెకున్న క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. అయితే త్రిష గురించి ఎన్నో రూమర్స్ వచ్చాయి. అందులో ప్రధానంగా ఆమె పెళ్లి గురించి చాలా రూమర్స్ వచ్చిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఆమె ఓ స్టార్ హీరోతో ప్రేమలో ఉందని పుకార్లు వినిపిస్తున్నాయి. ఆ హీరోతో కలిసి దిగిన ఫోటోని షేర్ చేస్తూ బర్త్‌డే విషెస్ చెప్పడం.. దాన్ని ఆమె తల్లి షేర్ చేస్తూ.. హార్ట్ సింబల్ జోడించడంతో ఈ వార్తలకు ఊతాన్నిచ్చాయి.అయితే తాజాగా త్రిష పెట్టిన స్టోరీ ఆమె ప్రేమలో ఉన్నారనే విషయాన్ని మరింత బలపరుస్తోంది. 'ప్రేమలో మునిగితే అది కొందరిని తికమక చేస్తుంది' అంటూ త్రిష తన ఇన్‌స్టాగ్రామ్‌లో స్టోరీ పెట్టారు. దీంతో త్రిష ప్రేమలో ఉన్నారనే విషయాన్ని ఈ స్టోరీ స్పష్టం చేస్తోందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. గతంలో ఎప్పుడు పెళ్లి గురించి రూమర్స్ వచ్చిన త్రిష వాటిని ఖండిస్తూ వచ్చింది. తను పెళ్లి చేసుకుంటే అధికారికంగా ప్రకటిస్తానని ఆమె చెప్పుకొచ్చింది. మరి ఇప్పుడు ప్రేమ గురించి స్టోరీలు పెట్టడం చూస్తే.. త్వరలోనే ఆమె నుంచి ప్రకటన వస్తుందని అభిమానులు ఎదురు చూస్తున్నారు. కాగా, ఈ ఏడాది త్రిష చేతి సినిమాలతో బిజీగా ఉంది. ఇప్పటికే ఐడెంటిటీ, గుడ్ బ్యాడ్ అగ్లీ, విదాముయార్చి సినిమాలతో ఆమె ప్రేక్షకులను పలకరించింది. ప్రస్తుతం ఆమె మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర', తమిళ స్టార్ హీరో సూర్య నటిస్తున్న 'కరుప్పు' సినిమాలు చేస్తోంది.

# దిల్ రాజు ఇంత గట్టిగా చెబుతున్నారంటే..



తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలో "ఫ్యామిలీ ప్రొడ్యూసర్" అనే పేరు సంపాదించుకున్న దిల్ రాజు ఇప్పుడు ఊహించని ట్రాక్ లోకి అడుగుపెడుతున్నారని తెలుస్తోంది. తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలో "ఫ్యామిలీ ప్రొడ్యూసర్" అనే పేరు సంపాదించుకున్న దిల్ రాజు ఇప్పుడు ఊహించని ట్రాక్ లోకి అడుగుపెడుతున్నారని తెలుస్తోంది. ఇటీవల "మార్కో" వంటి ఓవర్ వయోలెంట్ సినిమాతో గుర్తింపు పొందిన అనీఫ్ అదేని అనే దర్శకుడితో కొత్త సినిమా ప్లాన్ చేస్తున్నారన్న వార్త హాట్ టాపిక్ అయ్యింది. సాధారణంగా ఆయన ఎంచుకునే కంటెంట్‌ను పరిశీలిస్తే ఇది పూర్తిగా విరుద్ధం. అయితే దీని వెనుక వ్యూహమేంటనేది ఇప్పుడు అందరిలో ఆసక్తిని కలిగిస్తోంది. ఇటీవల "తమ్ముడు" ప్రమోషన్స్‌లో పాల్గొన్న దిల్ రాజు మాట్లాడుతూ "బొమ్మరిల్లు, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు లాంటి సినిమాలు కమర్షియల్ గా కలెక్షన్స్ తో పాటే గౌరవాన్ని తీసుకొస్తాయి. కానీ మార్కో లాంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఎక్కువ డబ్బు తీసుకురావచ్చు" అని వ్యాఖ్యానించారు. ఈ మాటల వల్ల ఒక నిర్మాతగా కమర్షియల్ గా, గౌరవం రెండింటిని బ్యాలన్స్ చేయాల్సిన అవసరం ఉందని ఆయన నమ్ముతున్నట్లు. ఇక ఈ సినిమా కోసం హీరో ఎవరో ఇంకా బయటపెట్టలేదుగానీ, 2026లో షూటింగ్ మొదలుపెట్టి 2027కి రిలీజ్ చేయాలన్నదే అసలు ప్లాన్.

ఇప్పటికే మార్కో సినిమా మీద వచ్చిన తీవ్ర విమర్శలూ, హింసాత్మకత పట్ల నార్త్ ఇండియా వరకు వచ్చిన నెగటివిటీ దిల్ రాజుకీ తెలుసు. అయినా సరే, అనీఫ్ స్టైల్ వైపు మొగ్గు చూపడం వెనుక ఆయన ప్లాన్ గట్టిగానే ఉన్నట్లు అనిపిస్తోంది. ఎస్వీసీ బ్యానర్ మీద కాకుండా, తన కూతురు హర్షిత రెడ్డి నిర్వహిస్తున్న "దిల్ రాజు ప్రొడక్షన్స్" పతాకంపై ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లడమే అందుకు కారణం అనిపిస్తోంది. ఇప్పటికే బలగం, లవ్ మీ లాంటి విభిన్న కథలకు ఈ సంస్థ నిలయంగా మారింది. ఇక గేమ్ ఛేంజర్ లాంటి పెద్ద సినిమాతో తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్న దిల్ రాజు, బోల్డ్ కంటెంట్‌తో అయినా కమర్షియల్ సక్సెస్ సాధించాలనే ఉద్దేశంతో ఇలా మారినట్లు సినీ వర్గాల్లో టాక్. ఈసారి ఫ్యామిలీ ఆడియెన్స్‌ను పక్కనబెట్టి, మాస్ ఆడియెన్స్‌ను టార్గెట్ చేస్తున్నారా అనే ప్రశ్నలు మొదలయ్యాయి. చివరికి పాజిటివ్ పబ్లిసిటీతో పాటు డబ్బు కూడా రావాలంటే ఈ మార్గం తప్పదని దిల్ రాజు భావిస్తుండొచ్చు. అయినా ఆయన ప్లానింగ్ చూస్తుంటే, మళ్ళీ ఒకసారి తెలుగు సినిమాకు కొత్త దిశ చూపించే ప్రయత్నంగా అనిపిస్తోంది.

## పూరి స్టైల్లో
# 'పరమపద సోపానం'



అర్ధనారి, తెప్ప సముద్రం, వెడ్డింగ్ డైరీస్ వంటి వైవిద్యమైన సినిమాలతో హీరో గా గుర్తింపు తెచ్చుకున్న అర్జున్ అంబటి నటించిన తాజా మూవీ 'పరమపద సోపానం'. జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్ కథానాయికగా నటించిన ఈ సినిమాని 'ఎస్.ఎస్. మీడియా' సంస్థ పై గుడిమిట్ల సువర్ణలత సమర్పణలో గుడిమిట్ల శివ ప్రసాద్ నిర్మించారు. స్టార్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ వద్ద అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేసిన నాగ శివ 'పరమపద సోపానం' చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వ బాధ్యతలు నిర్వహించారు. మాస్ మహారాజ్ రవితేజ 'ఈగల్' వంటి భారీ బడ్జెట్ సినిమాతో సంగీత దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న దేవ్ జాండ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ప్రపంచవ్యాప్తంగా జూలై 11న గ్రాండ్ గా విడుదల కాబోతోంది 'పరమపద సోపానం'. ఈ సందర్భంగా ఈ చిత్రం టీజర్ లాంచ్ వేడుకను కూడా గ్రాండ్‌గా నిర్వహించింది చిత్ర బృందం. అగ్ర నిర్మాత సి.కళ్యాణ్ ఈ సినిమా టీజర్ ను లాంచ్ చేసి చిత్ర బృందానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా హీరో అర్జున్ అంబటి మాట్లాడుతూ "శివ నాకు ఈ కథ చెబుతున్నప్పుడు.. హీరో ఎలివేషన్స్ ఏవైతే ఉన్నాయో.. అవి నాకు పూరి స్టైల్లో అనిపించాయి. వెంటనే ఈ సినిమా చేయడానికి ఒప్పుకున్నాను. శివ చాలా కష్టపడి ఈ సినిమాని పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాడు"అని తెలిపారు. దర్శకుడు నాగ శివ మాట్లాడుతూ "హీరో అర్జున్ అంబటి యాక్షన్ సీన్స్ లో, ఎమోషనల్ సీన్స్‌లో తన బెస్ట్ ఇచ్చాడు. జెన్నీ పాత్ర కూడా గుర్తుండిపోతుంది"అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్, శివ ప్రసాద్, దేవ్ జాండ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

**- వేములవాడ పట్టణ ఎస్ఐ : లింబాద్రి**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తమ భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని వేములవాడ ఎస్ఐ లింబాద్రి పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వాడకాన్ని నిరోధించేందుకు బుధవారం పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్రగ్స్ సరఫరా కొత్త పద్ధతుల్లో జరుగుతోందని, చాక్లెట్ల రూపంలో కూడా వాటిని సరఫరా చేస్తున్న దృశ్యాలు బయటపడుతున్నాయని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి అనుమానాస్పద పదార్థాలు గమనించినా వెంటనే 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం ఒకరి జీవితాన్ని మాత్రమే కాదు,తమ కుటుంబాన్ని,సమాజాన్ని కూడా నాశనం చేస్తుందన్నారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ హరికిషన్ మాట్లాడుతూ, యువతను మత్తు పదార్థాల బారినుంచి రక్షించేందుకు చేపడుతున్న చర్యలపై వేములవాడ పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమా రమేష్, డైరెక్టర్ శివ సాయి చరణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు చల్మెడ పరామర్శ...! ప్రగాఢ సంతాపం...!!



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలం,చీర్లవంచ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నేరేళ్ల భాస్కర్ గౌడ్ తండ్రి నేరేళ్ల నర్సయ్య గౌడ్ అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను, ఇదే గ్రామానికి చెందిన తెలంగాణ సత్తవ్వ కొడుకు జిందం రవి పాము కాటు తో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బుధవారం బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సెస్ డైరెక్టర్ హరిచరణ్ రావు, నాయకులు మ్యాకల రవి, ఆర్ సి రావు, బూర బాబు, రామతీర్థపు రాజు, రాము గౌడ్, నరేష్ పటేల్, జక్కుల నాగరాజు, గణేష్, అభిమన్యు, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి చల్మెడ పరామర్శ...! ఆర్థిక సాయం అందజేత..!!



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ రూరల్ మండలం,హన్మాజీపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గొర్రె రాజవ్వ-మైసయ్యలకు చెందిన ఇల్లు సోమవారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురికాగా బుధవారం బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు.అనంతరం ప్రమాదం జరిగిన ఇంటిని పరిశీలించి రాజవ్వ కుటుంబ సభ్యులతో ఆయన మాట్లాడి,ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం కావడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.వారి వెంట మండల అధ్యక్షుడు గోస్కుల రవి, సీనియర్ నాయకులు ఏస తిరుపతి, గడ్డం హన్మండ్లు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేశం, గ్రామశాఖ అధ్యక్షులు తీగల శ్రీనివాస్, పసుల అంజి, సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, గ్రామస్తులు స్థానికులు ఉన్నారు.

# శ్రీ సదా శివ ముత్యలమ్మ దేవాలయంను దర్శించుకున్న తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ నియోజకవర్గంలోని లాలాగూడ రైల్వే క్వార్టర్స్ వెనకాల ఉన్న శ్రీ సదాశివ దత్తాత్రేయ ముత్యాలమ్మ దేవాలయంలో ముత్యాలమ్మ కాళీమాత పోచమ్మ అమ్మవార్లను దర్శించుకున్న తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర అమావాస్య సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేకంగా పూజలు చేసిన అనంతరము వారు మాట్లాడుచూ ప్రతి మాసము అమావాస్య సందర్భంగా అన్నదానం చేస్తున్న దాతలను ఆలయ నిర్వాహకులను భక్తులకు అభినందిచారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్..

- **ప్రజల్లో మొదలైన ఓటు, నోటు,మద్యం మాట..**
- **మంథని నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ఎలక్షన్ మాటే..**
- **ప్రజలకు దగ్గరవుతున్న బీజేపీ, బి ఆర్ ఎస్..**
- **ఎన్నికల్లో గట్టి పోటి ఇవ్వనున్న బి ఆర్ ఎస్ పార్టీ..**
- **ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర అసంతృప్తి..**








మంథని ( ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రం మంథని నియోజక వర్గం లోని స్థానిక సంస్థల ఎన్నికల పై సెప్టెంబర్ 30 లోగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కి హై కోర్టు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆశావహులకు మరింత ఊపందుకున్నట్లయింది. దీంతో జన వాసా ప్రాంతంతో పాటు గ్రామాల్లో ఎక్కడ చూసినా స్థానిక సంస్థలు సర్పంచ్ ఎన్నికల గురించి అందరి నోట ఇదే మాట వినబడుతుంది. కొందరి నోటి నుండి ఓటుకు ఇగ మనకు డబ్బు, మద్యం మళ్ళా అందుతాయని ప్రజలు మాట్లాడుకుంటున్నారూ.మంథని నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ఎలక్షన్ మాటే వినబడుతుంది. గ్రామాల్లో ప్రజలకు బి ఆర్ ఎస్, బీజేపీ పార్టీలు దగ్గరవుతున్నాయి. ప్రభుత్వంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పటికీ వచ్చే ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ కు బి ఆర్ ఎస్, బీజేపీ పార్టీలు గట్టి పోటి ఇవ్వనున్నాయి. ముఖ్యంగా ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర అసంతృప్తి నెలకొన్న పరిస్థితిలు గ్రామాల్లో ప్రజలు మాట్లాడుకుంటున్న తీరు చూస్తేనే స్పష్టంగా అర్థం అవుతుంది. వచ్చే ప్రతి ఎన్నికల్లో మద్యం డబ్బు మాత్రమే కీలకం మారనుంది. ముఖ్యంగా అధికారంలో ఉన్న స్థానిక మంత్రులు అందుబాటులో లేకపోవడం ప్రజలు కొంత నిరాశలో ఉన్నట్టు.దీంతో బీజేపీ బిఆర్ఎస్ నాయకులు ప్రజల్లో చొచ్చుకొని వెళ్లడం ప్రజలకు అందుబాటులో ఉండీ ప్రజల బాగోగులు చూసుకోవడం వారి కుటుంబాలలో ఎవరు చనిపోయిన మందలించడం వంటి అంశాలు బిజెపి , బి ఆర్ ఎస్ కు కలిసోచ్చే అవకాశం ఎక్కువగా ఉందనీ రాజకీయ విశ్లేషకులు , మేధావులు,ప్రజాసంఘాలు నాయకులు, ప్రజలు పలువురు చర్చించుకుంటున్నారు.

# మత్తు పదార్థాల అనర్థాలపై విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలి

- **వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ : శ్రీనివాస్- వేములవాడ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ : అంజయ్య**
- **డ్రగ్స్ వినియోగం వ్యక్తిగతంగానే కాకుండా తమ కుంటుంబానికి, సమాజానికి సైతం తీవ్ర నష్టం**
- **మాదక ద్రవ్యాలపై అవగాహనలో భాగంగా చిత్రలేఖన పోటీలు-విజేతలకు బహుమతులు**






వేములవాడ, (ప్రశ్న న్యూస్) మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణా నివారణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న అవగాహన వారోత్సవాలు జిల్లాలో జోష్‌తో కొనసాగుతున్నాయి. జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో చిత్రలేఖన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థుల దశ నుండే మాదక ద్రవ్యాల హానికరతపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా, తమతో పాటు చుట్టుపక్కలవారిలో కూడా చైతన్యం కలిగించేలా విద్యార్థులు మారాలి అని పిలుపునిచ్చారు.అనంతరంవేములవాడ రూరల్ ఎస్ఐ అంజయ్య మాట్లాడుతూ, "మాదక ద్రవ్యాల వలన వ్యక్తిగత, సామాజిక నష్టాలు తీవ్రంగా ఉంటాయి. చిన్న వయసులోనే విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి దూరంగా ఉండాలి. ఎవరికైనా డ్రగ్స్ గురించి సమాచారం తెలిసినపుడు వెంటనే టోల్ ఫ్రీ 1908 నంబర్‌కు సమాచారం ఇవ్వాలి," అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,పోలీసులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

**- ముద్రకోల వెంకన్న ప్రీమియర్ లీగ్ ప్రారంభించిన చల్మెడ లక్ష్మీనరసింహారావు**





వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణానికి చెందిన 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ముద్రకోల వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముద్రకోల వెంకన్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఐబీపీ గ్యాస్ గోదాం మైదానంలో నిర్వహించిన ప్రారంభోత్సవంలో బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొని టాస్ వేసి టోర్నమెంట్‌కు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించి తమ ప్రతిభను చాటుకోవాలి" అన్నారు. ఇలాంటి టోర్నమెంట్లు యువతలో పోటీ స్పృహను పెంపొందిస్తాయని, వారికి మంచి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. యువతను ప్రోత్సహిస్తూ టోర్నీని నిర్వహిస్తున్న ముద్రకోల వెంకన్నను ఆయన అభినందించారు. క్రీడాకారులు, నిర్వాహకులు చల్మెడ లక్ష్మీనరసింహారావును శాలువాతో సన్మానించి గౌరవించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ టోర్నమెంట్‌లో 17వ వార్డుకు చెందిన నాలుగు జట్లు పాల్గొంటున్నాయని, ఫైనల్ మ్యాచ్ శుక్రవారం జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, జోగిని శంకర్, సిరిగిరి చందు, గోలి మహేష్, నాయకులు కొండ కనుకయ్య, అంజద్ పాషా, సందీప్, పర్వేజ్, గణేష్, రాకేష్, గోసుకుల రవి, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, టోర్నమెంట్ నిర్వాహకులు వడ్లూరి విష్ణు, మిరియాల సంతోష్, కందుకురు తారక్, శీలం విజయ్ యాదవ్, మద్దినేని హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9 సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

**- సీఐటీయూ అఖిలభారత కోశాధికారి ఎం.సాయిబాబా పిలుపు**




చర్లపల్లి(ప్రశ్నన్యూస్ )కార్మికుల హక్కులను కాలరాసేలా రూపొందించిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ అఖిల భారత కోశాధికారి ఎం.సాయిబాబా డిమాండ్ చేశారు. జూలై 9న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు, ఉద్యోగులకు పిలుపునిచ్చారు. చర్లపల్లి పారిశ్రామిక వాడలో ఎపిరాక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన గేట్ మీటింగ్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సాయిబాబా మాట్లాడుతూ ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ 12 గంటల పని విధానం యూనియన్ ల పై ఆంక్షలు ఈఎస్ఐ,పీఎఫ్ ప్రైవేటీకరణ వంటివి కార్మికులను బానిసలుగా మార్చే కుట్రలని ఆయన అన్నారు. ఇప్పటికే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్పు చేయడం పూర్తిగా కార్మిక వ్యతిరేకమని విమర్శించారు. జూలై 9 సమ్మె చరిత్రలోనే అతిపెద్ద సార్వత్రిక సమ్మెగా నిలవబోతోందని, అన్ని రంగాలలోని కార్మికులు ఇందులోభాగమవ్వాలన్నారుసీఐటీయూ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎపిరాక్ గౌరవాధ్యక్షుడు జె.చంద్రశేఖర్‌మాట్లాడుతూప్రస్తుత మోదీ పాలన ఒక కొత్త ఎమర్జెన్సీ మాదిరిగా ప్రజాస్వామ్య హక్కులపై దాడి చేస్తోంది. కార్మిక చట్టాలను తొలగించడం, ప్రైవేటీకరణ విధానంఇవన్నీ కార్మికులు పోరాడి సాధించిన హక్కులను తుడిచిపెట్టే చర్యలు అని అన్నారు. ఈ సమ్మెలో బ్యాంకింగ్, ఎల్ఐసి, పోస్టల్, బీఎస్ఎన్ఎల్, స్కీం వర్కర్లు, అసంఘటిత రంగ కార్మికులు పాల్గొంటున్నారని తెలిపారు. ఇది కేవలం కార్మికుల పోరాటం కాకుండాదేశ ఆర్థిక భద్రత ప్రజాస్వామ్య పరిరక్షణకు అనివార్యమైన పోరాటం అని స్పష్టం చేశారు.ఎపిరాక్ పరిశ్రమ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్. మణికంఠ మాట్లాడుతూ..ఢిల్లీ నుండి గల్లీ వరకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న కార్మిక వ్యతిరేక విధానాలను సీఐటీయూ అఖిల భారత కోశాధికారి ఎం.సాయిబాబా సార్వత్రిక సమ్మెను బలపరిచేందుకు కార్మికులకు స్పష్టత ఇచ్చారు. ఈ సమ్మెను బలపరచడంలో మా యూనియన్ పూర్తి స్థాయిలో పాల్గొంటుంది అన్నారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బి.వి. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు, ఎపిరాక్ ఎంప్లాయిస్ యూనియన్ పరిశ్రమ నాయకులు, ఆఫీస్ బేరర్లు జీఎస్ దుర్గాప్రసాద్, ఎస్.కె.రాముడు, ఎ.మల్లికార్జున రెడ్డి, ఈ.చంద్రశేఖర్ కమిటీ సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంసీలో సెక్రటరీలకి

# ఢోక లేదా,దోఖ చేస్తారా.?

- గుడ్డిమల్కపూర్, మలక్ పేట్, పటాన్ చెరువు, బోయిన్ పల్లి, ఏఎంసీ కూర్చీ పై కర్చీఫ్ ఎవరిది.?
- కొన్ని ఇన్చార్జిలతో, ఏకంగా సూపర్వైజర్ తోనే మార్కెట్లో సేవలు,మరో వింత "2"నెలల సమయం ఉన్న, పైరవీలు ముందే మొదలైంది.?
- యూనియన్ నాయకుల లాబింగ్ నా భూతో నా భవిష్యత్ - సిటిలో ఉన్న నాలుగు మార్కెట్ యార్డులకు భలే గిరాకీ
- కలుస్తే కష్టమైన పనినైనా సాధిస్తారు,మేత మోతాదులో ఉంటే మోగిస్తారు మేధావులు
- కాస్లీ యార్డులో పోస్టు కావాలా బాబు.? పెద్దల ఆశీస్సులు,నాయకుల కనుసన్నల్లో,అధికారుల మౌనం.?
- సిటీలో ఉన్న ఏఎంసీ సెక్రటరీ పోస్ట్ కు ఎసరు పెడుతుంది ఎవరు.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో ఏం జరిగుతుంది.రైతులకు సమస్యలు తలెత్తకుండా నిరంతరం నూతన ఆలోచనలతో,విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టేదే కేవలం వ్యవసాయ శాఖ.ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న "162"మార్కెట్ యార్డులల్లో సెక్రటరీలను నియమిస్తారు.వారి పరివేక్షనలో మార్కెట్ యార్డులో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటారు అధికారులు.ముఖ్యంగా ఉన్నత శ్రేణి అధికారి యార్డులో రైతులకు, కమీషన్ ఏజెంట్లకు వారధిగా నిలిచి సమస్యలు పారద్రోలే విధంగా ముందుకు సాగుతారు."రైతు పంటలకు గిట్టుబాటు ధర"ప్రభుత్వం ఆధీనంలో ఉంటుంది.ఆ విషయంలో మాత్రం అధికారులు తలదూర్చకుండా పాలకుల ఫైనల్ నిర్ణయం కోసం ఎదురుచూస్తారు.

మార్కెట్ యార్డులో రైతులకు రెండు శాతం కమీషన్, కమీషన్ దార్లు తెల్లచిట్టీలు ఇవ్వడం, తూకంలో ఇబ్బందులు,సమయానికి ఆర్థిక లావాదేవీలు నిర్వహించుకోవడం,వివిధ రకాల కారణాలతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే మార్కెట్ సెక్రటరీ చర్యలు తీసుకునే ప్రక్రియ వ్యవసాయ చట్టంలోనే ఉంది.ఇదే ప్రతి మార్కెట్ లో జరిగే నిరంతర ప్రక్రియ.ఒకవేళ అధికారి కమీషన్ ఏజెంట్లకు కొమ్ము కాసిన, రైతుల పట్ల దురుసుగా ప్రవర్తించిన ఉన్నత అధికారులు చర్యలు తీసుకుంటారు.ఈ నేపథ్యంలో అధికారి పై వేటు లేక బదిలీ ఉంటుంది.ఇది సర్వసాధారణం.అదిగాక ప్రతి అధికారి విధులు నిర్వహిస్తున్న చోట రెండేళ్లు కాలం పరిమితి ముగిసింది అంటే సాధారణ బదిలీలు మనం నిరంతరం చూస్తుంటాం.ఇది కేవలం వ్యవసాయ శాఖలోనే కాదు అన్ని శాఖల్లో జరిగే ప్రక్రియ! కానీ అసలు విషయం ఏమిటంటే ఒకొక్క శాఖలో ఒక్కొక్క యూనియన్ ఉంటుంది.దాని విధి విధానాలు ఏమిటో తెలుసుకుందాం.

**అధికారుల పై యూనియన్ల పాత్ర:** వ్యవసాయ,మార్కెట్ కమిటీ,ఉద్యోగుల సెంట్రల్ ఫోరం,హైదరాబాద్.ఈ యూనియన్లో ఉండే నాయకులు బహు మేధావులు. అసలు వీరి విధి విధానాలు: మార్కెట్ కమిటీ లో ఆరోపణలు,ఏమైనా వివాదాస్పద సమస్యలు వారి చూట్టూ బిగించుకుంటే, అవి జఠిలంగా మారినప్పుడు వాటిని పరిష్కరించడం, అధికారులు పై ఉన్నత అధికారులు కారణం లేకుండా బదిలీలు,వేటు తదితర అంశాలపై చర్యలు తీసుకుంటే యూనియన్ నాయకుల పాత్ర కీలకంగా మారనుంది.అయితే కొంతమంది లీడర్లు విధులు మరిచి బదిలీల నామస్మరణం చేస్తూ,నాయకులు, ఉన్నతాధికారుల చూట్టూ ప్రదక్షనలు చేస్తున్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చాలు ఆ పాలకుల పంచన ఫోటోలకు ఫోజులు ఇస్తూ వారికి కొమ్ము కాస్తున్నారు.సంబంధిత శాఖ మంత్రికి సుపరిచితులుగా మారి తమ పనులను సులువుగా చేసుకుంటారు.




ఈ నేపథ్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ సెక్రటరీ పదవి కాలం మరో రెండు మాసాల్లో ముగిస్తున్న సమయంలో,ఆ కూర్చీ పై ఫోకస్ చేస్తుంది ఎవరు ?ఆయన రెండేళ్ల పదవి కాలం ఈ సంవత్సరం సెప్టెంబర్ రెండున ముగుస్తున్నందున బోయిన్ పల్లి ఏఎంసీ కూర్చీ పై కర్చీఫ్ చేయాలనుకుంటుంది ఎవరు?వారిని ప్రోత్సహిస్తుంది ఎవరు?ఇదే తరహాలో మిగిత మూడు కీలకమైన మార్కెట్లల్లో కూడా చక్రం తిప్పుతున్న యూనియన్ నాయకులు ఎవరు ?గడిచిన కొన్ని రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యేతో భేటీ అయ్యింది ఎవరు? ఎమ్మెల్యే సిఫార్సు లేఖ సంబంధిత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెషికి చేరెటట్లు చోరవ తీసుకుంది ఎవరు ? అసలు మార్కెట్ సెక్రటరీల బదిలీల విషయంలో యూనియన్ నాయకుల పాత్ర ఎంతవరకు పనిచేస్తుంది ? అయితే నగరంలో ఉన్న నాలుగు మార్కెట్ సెక్రటరీల డిమాండ్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు ? ఈ మొత్తం ఎపిసోడ్ లో ఎవరు ఆయూనియన్ నాయకులు ? ఆయన గతంలో ఓ సూపర్వైజర్ నీ సస్పెండ్ చేయాలని మార్కెటింగ్ శాఖ నుంచి ఉత్తర్వులు వస్తే ఇప్పిటిదాక గుడ్డిమల్కపూర్ మార్కెట్ సెక్రటరీ చర్యలు తీసుకోకుండా అడ్డుపడుతున్న యూనియన్ నాయకులు ఎవరు ? తప్పు చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోకుండా పదోన్నతి కోసం పైరవీలు చేస్తుంది ఎవరు ? ఇలాంటివి మన సమాజంలో చూట్టూ జరుగుతున్న యూనియన్ల లాబింగ్ కొక్కోలలు.వీటిని మార్చేవారు లేరా ఇక రారా ?రేపు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ సెక్రటరీ గా రాబోయే కొత్త బాస్ ఎవరో చూడాల్సిందే !.

# 119 డివిజన్లో అన్ని సమస్యలే

# ప్రజలతో ఆటలు వద్దు:ఈటెల

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గంలో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో మౌళిక సమస్యలు తాండవం చేస్తున్నట్లు నిన్న బుధవారం ఉదయం 11:36 నిమిషాలకు ఓల్డ్ బోయిన్ పిల్లి డివిజన్ ప్రాంతంలో పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ పర్యటిస్తూ ఆయన విలేకరులతో పంచుకున్నారు. ముఖ్యంగా కూకట్పల్లి నియోజకవర్గంలో ఓల్డ్ బోయిన్ పిల్లి డివిజన్ ఓ మణి హారామన్నారు.ఇక్కడ ప్రజలు అత్యధికంగా ఉత్తర తెలంగాణ జల్లాకు చెందిన వారున్నారు.వాస్తుకు శుభసూచకం అయిన ఓల్డ్ బోయిన్ పిల్లి డివిజన్ ప్రాంతం నుంచే నా పాదయాత్ర మొదలు చేస్తున్నట్లు,స్థానిక మౌళిక సమస్యల పై ప్రజలతో ముఖాముఖి చర్చలు జరిపారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై దృష్టి పెట్టిన ఎంపీ ఈటల రాజేందర్.డివిజన్ ప్రాంతంలో కాలనీ వాసులు ఎంపీ ఈటెల రాజేందర్ పర్యటిస్తూ వారి సాధకబాధకాలు అడిగి తెలుసుకుంటున్న సమయంలో ఆర్తీ ఇస్తూ తిలకం దిద్ది జై భారత్ మాతా కీ జై అంటూ నినాదాలతో హొూరెత్తించారు.అలాగే ముఖ్యంగా స్థానికంగా మౌళిక వసతుల కల్పనలో ప్రభుత్వం, సంబంధిత అధికారులు విఫలం కావడంతోనే సమస్యలు ఈ విధంగా శివతాండవం చేస్తున్నాయని ఆయన అన్నారు.కానీ ప్రజల ఇబ్బందులు విషయంలో అధికారులు ఏమాత్రం తాస్కరం చేస్తే ఉపేక్షించేది లేదంటూ ఎంపీ తెలిపారు. స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులు పట్టించుకోని ప్రభుత్వం,ఏదో కొంపలు మునిగే పోతున్నట్టు సంస్థాగత ఎన్నికలకు తెర లేపారు. ఏదేమైనా మొదట"బిసి రిజర్వేషన్ తేలిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని ఈటెల డిమాండ్ చేశారు. బహుజనులకు సముచిత స్థానం కల్పించక పోతే రాబోయే ఎన్నికల్లో బిసి కులస్తులే గట్టి సమాధానం చెబుతారన్నారు.అలాగే ఓల్డ్ బోయినపల్లిలోని రాజరాజేశ్వరి నగర్ లో పర్యటించి కాలనీ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కాలనీలో సరైన రోడ్లు లేవని,తాగునీరు రోజు రావడంలేదని, భూగర్భ డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని,కాలనీ చౌరస్తానుకేంద్ర బిందువు చేసుకొని ఆకతాయిలకు అడ్డాలుగా మారాయని వివరించారు. ఆడపిల్లలుతో బయటకు రావాలంటే భయంగా ఉందన్నారు.ఎంపి ఈటల రాజేంద్ర మాట్లాడుతూ స్థానికులకు ఎలాంటి భయభ్రాంతులకు గురి కావాల్సిన అవసరం లేదు సంబంధిత అధికారులకు నేనే లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి మీ సమస్యను దూరం చేస్తామన్నారు.అలాగే కొంత మంది మహిళలు ఆయన రాకతో ఆర్తీ ఇస్తూ తిలకం దిద్ది జై ఈటెల అంటూ నినాదాలతో దద్దరిల్లింది.ఆయన మీ ప్రేమకు ధన్యవాదాలు. ఎక్కడికైనా వెళితే వారి సమస్యల గురించే చెప్తారు కానీ ఇక్కడ ఉన్న వారంతా నా ఆరోగ్యం గురించి కూడా పట్టించుకున్నందుకు ధన్యావాదాలు తెలియజేశారు.మహానగరం హైదరాబాద్ 50 ఏళ్లుగా అభివృద్ధి చెందుతుంది. దేశ నలుమూలల నుంచి నాలుగు రకాల ప్రజలు ఇక్కడికి వస్తున్నారు.ఉపాధి కోసం వచ్చేవారు,పొట్టచేత పట్టుకుని



నగరానికి వచ్చేవారు, చిన్న చిటిక పేరుతో ఇళ్లలో పనిచేయడం కోసం వచ్చేవారు, ఉత్తర భారతీయులకు తెలంగాణ ఉపాధి కేంద్రంగా మారింది అనడానికి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చేవారే ఓ ఉదాహరణ అంటూ అదిగాక మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం మినీ ఇండియాగా మారిపోయింది.ఎంపీ పార్లమెంటు నియోజకవర్గంలో ఒక పక్క ఆకాశహర్మ్యాలు, మరోపక్క బస్తీలు ఉన్నాయి.గ్రామీణ పేదరికం కంటే పట్టణ పేదరికం చాలా భయంకరంగా ఉంటుంది. నగరంలో అపార్ట్మెంట్ ల పాత్ర ప్రజల జీవితాల్లో జీవన విధానాన్ని మార్చేసింది.నూతన కల్చర్ వచ్చి నాలుగు రెట్ల జనాభా పెరిగిన తరువాత కూడా భూగర్భ డ్రైనేజీ లైన్ల సైజ్ పెరగలేదు.కొత్త లైన్లు వేయాలని ఈ మధ్యే ధర్నా కూడా చేసినట్లు ఆయన గుర్తు చేశారు.స్టామ్ వాటర్ లైన్లు లేవు, వాటిని కూడా కట్టాలని అధికారులకు తెలియజేశాము. ఈ సమస్య సిటీ అంతా ఉంది.కానీ దీనిని తప్పకుండా పరిష్కరించాలి. అర్థరాత్రి సగటు మనిషికి ఏమైనా ఇబ్బందులు చోటు చేసుకుంటే ఔషదాలు (మెడిసిన్) దొరకడం లేదు.కానీ కుతి లేస్తే మద్యం సీసా మాత్రం దొరుకుతుంది.పసి ప్రాయంలోనే పిల్లలు కూడా మద్యం కి అలవాటు అవుతున్నారు అంటే వ్యవస్థ ఏవిధంగా తయారైందో అర్థమవుతుంది. తల్లిదండ్రులకు చిన్న విజ్ఞప్తి పిల్లలని వాళ్ళ మానాన వాళ్ళని వదిలిపెట్టకండి, ఏం చేస్తున్నారో దృష్టి పెట్టండి. ఎవరితో స్నేహం చేస్తున్నారో చూడండి.ఇది చాలా ముఖ్యమైన సమస్య. తల్లిదండ్రులు దయచేసి వీలైనంత వరకు వీటి పై ఫోకస్ చేయండి.మంచి చెడును గమనించండి.లిక్కర్ షాపులు బంద్ చేస్తే జీతాలు కూడా ఇచ్చే పరిస్థితి లేదు ప్రభుత్వానిది.మనం పురోగమనంలో లేము, తిరోగమనంలో ఉన్నాము. లిక్కర్ ద్వారా ఆదాయం రావాలని కోరుకోవడం మంచింది కాదు.ఇది ఆదాయం పెరుగుతుంది అంటే సమాజంలో టెన్షన్ పెరుగుతుందని అర్థం చేసుకోవచ్చు.ఎన్నో కుటుంబాలను, సంసారాలని కొల్లగొడితే తప్ప ఈ ఆదాయం రాదు.

ఆదాయం పరిశ్రమలతో, రియల్ ఎస్టేట్ తో, భారీ కార్ల ఉత్పత్తి, వాణిజ్య సముదాయాలతో ఆదాయాన్ని సమకూర్చుకోవాలి తప్ప, ఇతర మార్గాల ద్వారా ముందుకు పోతే మిగిలేది శూన్యమే. మరో విషయం ఏమిటంటే స్థానికులు సామాజిక భవనం (కమ్యూనిటీ హాలు) కావాలి అని అడిగారు.భూమి ఉంటే వెంటనే హాలు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తాం. ఈ కార్యక్రమంలో సమతా నగర్ ప్రెసిడెంట్లు రామచంద్రరావు మధుసూదన్ రెడ్డి జెవిఆర్ ఎంక్లేవ్ వెంకటేశ్వరరావు రమేష్ యాదవ్ బిజెపి నాయకులు కాంతారావు రాజేశ్వరరావు శ్రీకర రావు డివిజన్ ప్రెసిడెంట్ సంతోష్ గౌడ్ అమర్ సింగ్ రాథోడ్ రాజుగౌడ్ మహిళా మోర్చా లక్ష్మీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నాటి ఎమర్జెన్సీని వ్యతిరేకిస్తూ

# తీర్మానం చేసిన కేంద్ర కేబినెట్

### - ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. దేశంలో అత్యయిక పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించినప్పటి ఘటనలను గుర్తు చేసుకుంటూ దానిని వ్యతిరేకిస్తూ ప్రత్యేక తీర్మానం చేయడంతో పాటు, ఆగ్రా, పుణె నగరాల్లో చేపట్టనున్న ముఖ్యమైన ప్రాజెక్టులకు ఆమోద ముద్ర వేసింది. అలాగే, వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్రను అభినందిస్తూ మరో తీర్మానాన్ని ఆమోదించింది.కేంద్ర కేబినెట్ సమావేశం ప్రారంభంలో ఎమర్జెన్సీ సమయంలో ఇబ్బందులు ఎదుర్కొన్న బాధితులకు నివాళిగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం అత్యవసర పరిస్థితిని వ్యతిరేకిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు. ఈ ఏడాదితో "సంవిధాన్ హత్యా దివాస్"కు 50 ఏళ్లు పూర్తయ్యాయని కేబినెట్ ఈ సందర్భంగా పేర్కొంది. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన వారి త్యాగాలను గౌరవించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేసింది.ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో అంతర్జాతీయ బంగాళాదుంప కేంద్రం (సి.ఐ.పి) ఆధ్వర్యంలో దక్షిణాసియా ప్రాంతీయ పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ కేంద్రం ఏర్పాటుకు సుమారు రూ.111.5 కోట్లు ఖర్చవుతుందని అంచనా. దీంతోపాటు, మహారాష్ట్రలోని పుణె మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణ పనులకు కూడా మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. ఈ విస్తరణ పనుల కోసం రూ.3,626 కోట్ల వ్యయాన్ని ఆమోదించింది. ఝూర?ండ్‌లోని ఝరియా బొగ్గు గనుల ప్రాంతంలో నిర్వాసితులైన కుటుంబాల పునరావాసం కోసం రూపొందించిన "ఝరియా మాస్టర్ ప్లాన్"కు కేంద్ర కేబినెట్ రూ.5,940 కోట్లను కేటాయించింది. ఈ నిధులతో నిర్వాసిత కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవడం, వారికి నైపుణ్య శిక్షణ ఇవ్వడం, స్థిరమైన జీవనోపాధి మార్గాలను చూపించడం వంటి కార్యక్రమాలు చేపడతారు.భారత వ్యోమగామి శుభాంశు శుక్లా నేతృత్వంలోని బృందం విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశించడాన్ని స్వాగతిస్తూ కేంద్ర మంత్రివర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. శుభాంశు శుక్లా 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను మోసుకెళ్లారని కేబినెట్ ప్రశంసించింది. ఈ సందర్భంగా శుభాంశు శుక్లాతో పాటు ఇతర వ్యోమగాములకు అభినందనలు తెలియజేసింది.

# మాకు ఇండియా ఫస్ట్.. కొందరికి మోదీ ఫస్ట్

### - శశిథరూర్ పై ఖర్గే ఫైర్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కాంగ్రెస్ నేత శశిథరూర్ ప్రశంసించడంపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా స్పందించారు. "మాకు దేశమే ప్రథమం, కానీ కొందరు వ్యక్తులకు మోదీయే ప్రథమం" అంటూ శశిథరూర్ ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశం చేపట్టిన దౌత్యపరమైన చర్యలపై 'ది హిందూ' పత్రికలో శశిథరూర్ రాసిన వ్యాసం చుట్టూ జరుగుతున్న చర్చల నేపథ్యంలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాసంలో, ప్రధానమంత్రి మోదీ శక్తి, చైతన్యం, ప్రపంచ వేదికపై నిమగ్నమవ్వాలనే ఆయన తపన భారతదేశానికి "ప్రధాన ఆస్తి"గా నిలుస్తోందని, అయితే దీనికి మరింత మద్దతు అవసరమని థరూర్ పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీని ఇబ్బందికి గురిచేయడమే కాకుండా పార్టీ హైకమాండ్ కు, థరూర్‌కు మధ్య దూరాన్ని మరింత పెంచాయి. పార్టీ లైన్‌కు అనుగుణంగా థరూర్ మాట్లాడకపోవడంపై హైకమాండ్ అసంతృప్తితో ఉంది. మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, "శశిథరూర్ ఇంగ్లిష్ చాలా ధారాళంగా మాట్లాడతారు. నాకు ఇంగ్లిష్ అంత బాగా రాదు. ఆయన భాష చాలా బాగుంటుంది. అందుకే ఆయన్ను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా నియమించాం" అని అన్నారు. 26 మంది అమాయకులు మరణించిన పహల్గామ్ దాడి తర్వాత, ప్రతిపక్షాలన్నీ సైన్యానికి అండగా నిలుస్తాయని చెప్పాయని ఖర్గే గుర్తుచేశారు. "దేశం ముందు, పార్టీ తర్వాత అన్నాం. కానీ కొందరు వ్యక్తులు 'మోదీ ముందు, దేశం తర్వాత' అని భావిస్తున్నారు. మేమేం చేయగలం?" అని ఆయన వ్యాఖ్యానించారు. మరోవైపు ఓ కార్యక్రమంలో థరూర్ మాట్లాడుతూ, తాను రాసిన వ్యాసాన్ని తాను బీజేపీలో చేరడానికి చేస్తున్న ప్రయత్నంగా చూడరాదని, అది జాతీయ ఐక్యత, దేశ ప్రయోజనాలు, భారతదేశానికి అండగా నిలవడమనే ఉద్దేశంతో చేసిందని స్పష్టం చేశారు.

# భారత్‌తో చర్చలకు సిద్ధం

### - పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్



ఇస్లామాబాద్ (ప్రశ్న న్యూస్) ఉగ్రవాద కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేంత వరకు పాకిస్థాన్‌తో ఎలాంటి చర్చలు జరిపేది లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేస్తున్నప్పటికీ, పాకిస్థాన్ మాత్రం చర్చల అంశాన్ని పదేపదే లేవనెత్తుతోంది. ఇరు దేశాల మధ్య పరిష్కారం కాని వివాదాలపై అర్థవంతమైన చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తాజాగా మరోసారి ప్రకటించారు. సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్)తో ఇటీవల జరిపిన టెలిఫోన్ సంభాషణలో షరీఫ్ ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు రేడియో పాకిస్థాన్ తెలిపింది. జమ్మూకశ్మీర్ సమస్య, ఉగ్రవాదం, వాణిజ్య సంబంధాలు, జలాల పంపిణీ వంటి కీలక అంశాలపై చర్చించడానికి పాకిస్థాన్ సుముఖంగా ఉందని ఆయన పేర్కొన్నట్లు తెలిపింది. పశ్చిమాసియాలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై సౌదీ యువరాజు ఎంబీఎస్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఫోన్‌లో చర్చించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా భారత్, పాకిస్థాన్ మధ్య ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను షరీఫ్ ప్రస్తావించారని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పినట్లు సమాచారం.గతంలో పహల్గామ్ ప్రాంతంలో ఉగ్రదాడి జరిగిన అనంతరం, భారత సైన్యం పాకిస్థాన్‌పై సైనిక చర్య చేపట్టింది. ఈ పరిణామాల నేపథ్యంలో, అంతర్జాతీయ సమాజం నుంచి మద్దతు కూడగట్టేందుకు పాకిస్థాన్ ప్రయత్నించింది. ఇందులో భాగంగా సౌదీ అరేబియా, ఇరాన్, అజర్‌బైజాన్ వంటి దేశాలను సంప్రదించింది. పాకిస్థాన్‌తో చర్చల అంశంపై స్పందించిన భారత్, సరిహద్దు ఆవలి నుంచి ఉగ్రవాద కార్యకలాపాలు పూర్తిగా ఆగిపోయే వరకు ఎలాంటి చర్చలు ఉండవని తేల్చి చెప్పింది. ఉగ్రవాదం, చర్చలు ఏకకాలంలో కొనసాగడం అసాధ్యమని, నీరు, రక్తం కలిసి ప్రవహించలేవనే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలని భారత్ గట్టిగా హెచ్చరించింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588